## రెవెన్యూ అక్రమాలపై

**కాళ్లు అరిగేలా తిరుగుతున్నా స్పందించని అధికారులు**

# కలెక్టర్ గారూ.. స్పందించండి

5లో..




- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవిన్యూ శాఖ అర్జీలే కోకొల్లలు
- అటవీశాఖ భూములను రెవెన్యూలో ఉన్నట్లు చూపిస్తారు
- అడిగినంత డబ్బులు ఇవ్వకుంటే 22ఏ లోకి మీ భూములు మార్పు
- గత ప్రభుత్వంలో దర్జాగా మార్పులు
- భూ బాధితులు ప్రభుత్వంపై గగ్గోలు
- కాటికెళ్లేంత వరకు తీరని సమస్యలతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- ఇదే తంతుగా దోచేస్తున్న లాయర్లు
- సీఎం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూశాఖపై ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహం మరే శాఖపై లేదంటే అతిశయోక్తి కాదు. చివరికి పోలీసు శాఖను కూడా క్షమిస్తారేమోకానీ రెవిన్యూ శాఖను మాత్రం ప్రజలు క్షమించేలా లేరు. ఎందుకంటే ఈ శాఖలో కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారులు వరకు ఎవరో ఒకరిద్దరు తప్ప మిగిలినవారంతా ప్రజల రక్తాని పీల్చి పిప్పి చేస్తున్నారు. తమ భూములకు సంబంధించిన రికార్డులు ఇవ్వాలన్నా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ప్రయత్నించినా అధికారులకు మామూళ్లు ఇవ్వాల్సిందే. మాభూము లపై మీ పెత్తనం ఏంటి, మీ కెందుకు డబ్బులివ్వాలని ఎవరైనా ప్రశ్నిస్తే ఇక తమ భూముల గురించి వారు మర్చిపోవాల్సిందే. ఎందుకంటే భూములు మరుక్షణం 22ఏ కింద మారిపోతాయి. దీంతో అప్పటి వరకు తమ పేరుపైనున్న భూములు తమవి కాకుండా పోవడంతో విలవిలలాడిపోతున్న వారెందరో ఉన్నారు. ప్రస్తుతం కోర్టుల చుట్టూ తిరుగుతూ తీవ్రంగా నష్టపోతున్నారు. తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్



### తిరుపతిలో ప్రారంభమైన జాతీయస్థాయి

## సహకార వర్క్‌షాప్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకార శాఖతో కలిసి, "సహకార రంగం అభివృద్ధి డిజిటలైజేషన్, గ్రైన్ స్టోరేజ్, **M-PACS** విస్తరణ కోఆపరేటివ్ బ్యాంకింగ్ బలపరిచే దిశగా" అనే అంశంపై జాతీయ స్థాయి రెండు రోజుల వర్క్ షాప్ బుధవారం ఉదయం తిరుపతి తాజ్ హొటల్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా రెండు రోజుల సదస్సును రాష్ట్ర సహకార కమీషనర్ సహకార సంఘాల రిజిస్ట్రార్ ఎ. బాబు, భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వశాఖ కార్యదర్శి డా. అశీష్ కుమార్ భూటాని,

మిగతా 8లో..

## ఎస్వీయూ వీసీగా తాత నర్సింగ్ రావు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్**

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్ గా హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ తాత నర్సింగ్ రావును నియమిస్తూ బుధవారం రాత్రి రాష్ట్ర ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన బెనారస్ వర్సిటీలో పీజీ పూర్తి చేసి పలు ఐఐటి కళాశాలలో అధ్యాపకులుగా పనిచేశారు. మంత్రి నారా లోకేష్‌తో వ్యక్తిగతంగా నర్సింగ్‌రావు గుర్తింపు పొందడంతో ఆయనను వీసీగా నియమించినట్లు సమాచారం. త్వరలోనే ఆయన విసీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

**కుప్పం ఎన్ఆర్ఈజీఎస్‌లో**

## భారీ పెనాల్టీ..




సామాజిక తనిఖీలో బయటపడిన అవినీతి అక్రమాలు

2 లక్షల 65 వేలు అవినీతిని గుర్తించిన ఆడిటింగ్ అధికారులు

కుప్పంలో పక్కదారి పడుతున్న ఉపాధి హామీ పథకం

వివరాలు 5లో

4 లో




## పశువైద్య చికిత్స బోధన సదస్సు ప్రారంభం

- పశువైద్యంలో స్పెషలైజేషన్ చాలా అవసరం
- విద్యార్థులు ఆధునిక టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని మాజీ విసి డాక్టర్ ఎస్.తిలగర్
- పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు ఏఐ పాత్ర చాలా ఉంది : విసి జేవి రమణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక యుగంలో పశుపక్షాదులకు అందించాల్సి మెరుగైన వైద్యసేవలు, శస్త్రచికిత్సలకు పశువైద్యంలో స్పెషలిలైజేషన్ చాలా అవసరమని తమిళనాడు వెటర్నరీ యూనివర్శిటీ మాజీ వీసీ డాక్టర్ ఎస్.తిలగర్ అన్నారు. ఎస్వి వెటర్నరీ యూనివర్సిటీలో పశువులకు సంక్రమించే వ్యాధులు, నిర్ధారణ, నివారణ, శస్త్ర చికిత్సలపై రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రొఫెసర్ కే.వీరబ్రహ్మయ్య అధ్యక్షతన ఘనంగా ప్రారంభించారు.

## వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన
# దబ్బల కుటుంబం..



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** వైయస్ ఆర్ కుటుంబం సభ్యులుగా ఆనాటి నుండి నేటి వరకు అత్యంత సన్నిహితంగా ఉంటు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అన్న కు ఉంటూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి అహార్నిసలు శ్రమిస్తూ సూళ్లూరు పేట మండలంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని బలో పేతం చేసిన దివంగత నేత దబ్బల రాజారెడ్డి సతీమణి, తనయుడు సూళ్లూరుపేట మున్సిపాలిటి చైర్మెన్ దబ్బల శ్రీమంత్ రెడ్డికి స్టేట్ ఎగ్జి కూట్ కౌన్సిల్ నెంబరుగా అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో దబ్బల కుటుంబం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన నేటి సూర్య దిన పత్రిక ప్రతినిది తో మాట్లాడు తూ మాకు వైయస్ కుటుంబం పై ఉన్న అభిమానం , ప్రేమానురాగాలతో ముడి ఉందని అన్నారు. మేము ఉన్నంత కాలం వైయస్ జగన్ మోహన్ రెడ్డి వెంటే ఉంటానని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎల్ల వేళలా పని చేస్తూ పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు. 2029, లో జరిగే ఎన్నికల్లో అధ్యధిక స్థానాలు గెలిచి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం తధ్యమని హర్షం వ్యక్తం చేశారు.

## సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను సందర్శించిన
# డిఆర్ఎం శైలేంద్ర సింగ్



**తడ మేజర్ న్యూస్:** తడ,సూళ్లూరుపేటలో ఇటీవల నూతనంగా నిర్మించి ప్రారంభించిన రైల్వే స్టేషన్ ను బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఆర్ఎం శైలేంద్ర సింగ్ పరిశీలించారు. డిఆర్ఎం వస్తున్నారన్న సమాచారంతో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్ ,శివాలయం చైర్మన్ ఆదినారాయణ రెడ్డి అక్కడికి చేరుకొని డిఆర్ఎమ్ కు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం సూళ్లూరుపేట ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సమస్యలను పరిష్కరించాలని డిఆర్ఎం ను కోరారు.



సూళ్లూరుపేట రైల్వే స్టేషన్లో ఉన్న ప్రధాన సమస్యలు రైల్వే స్టేషన్ కు తూర్పు వైపున టికెట్ కౌంటర్ ను ప్రారంభించాలని పట్టణంలో పెండింగ్లో ఉన్న అండర్ బ్రిడ్జి ను వెంటనే నిర్మించాలని రైల్వే స్టేషన్లో ఒకటి రెండు మూడు ప్లాట్ ఫారం లో ఉన్నట్టుగా నాలుగవ నెంబర్ ప్లాట్ఫారం పైన ప్రయాణికుల కోసం లిఫ్ట్ ఏర్పాటు చేయాలని స్టేషన్ ప్లాట్ ఫామ్ పైన కూలింగ్ వాటర్ వసతి ఏర్పాటు చేయాలని సూళ్లూరుపేట చెన్నై మధ్య నడుస్తున్న సబర్బన్ రైళ్లలో కొన్నింటిని ఎక్స్ప్రెస్ రైలుగా వ రా ర్చి లిమిటెడ్ స్టా ప్ సర్వీసులుగా వ రా ర్చా ల ని శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని దృష్టిలో పెట్టుకొని బెంగుళూరు వెళ్లి రావడానికి వీలుగా సూళ్లూరుపేటలో సంఘమిత్ర రైలును స్టాపింగ్ ఇవ్వాలని రైల్వే స్టేషన్ లో రైలు సమయాన్ని తెలియజేసే ఎలక్ట్రానిక్ బోర్డులు సక్రమంగా పనిచేసేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు డిఆర్ఎం సానుకూలంగా స్పందిస్తూ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కు రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరం ఉందని మిగిలిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు మరియు టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దండి రాఘవయ్యకు
## చిట్టి వేలు జయ గోపాల్ సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులైన మా ఆప్తులు, శ్రేయోభిలాషులు, పెద్దరికం కలిగిన వారు, శ్రీ దండి. రాఘవయ్యకి దేవస్థానం మాజీ పాలక మడలి సభ్యులు చిట్టివేలు జయ గోపాల్ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మా స్వగృహమునకు వచ్చిన సందర్భంగా మా చిరు సన్మానంతో సత్కరించడం జరిగింది.

# జిఎస్టిపై విద్యార్థులకు అవగాహన




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలపై బుధవారం శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపల్ సి ప్రకాష్ బాబు అవగాహన కల్పించారు. ఇందులో సేవా పనులు సంస్కరణ పనులు నుంచి మినహాయింపులు రెండు స్లాబులు పద్ధతితో కొనుగోలు శక్తి పెరిగి జిడిపి పెరుగుదలకు కారణమవుతుందన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చార్టెడ్ అకౌంటెంట్ తెల్లాకుల వంశీ కృష్ణ మాట్లాడుతూ, నూతన జీఎస్టీ 2.0 సంస్కరణలు తక్షణ లాభాలకంటే వినియోగదారులకు రాబోయే రోజుల్లో మరింత లాభదాయకంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు పన్ను విధాన చట్టాలపై పద్ధతులపై అవగాహన కల్పిస్తే వారిలో ప్రశ్నించే స్వభావం అలవరుతుందని, పాత పన్ను విధానం నుంచి కొత్త సంస్కరణల దిశగా అడుగులు వినియోగదారుడికి అందులోని పారదర్శకత అర్థమౌతుందని వివరించారు. టిటిడి ఇంటర్నల్ ఆడిటర్ కలిశెట్టి భాను మణికంఠ మాట్లాడుతూ, జిఎస్టిపై విద్యార్థుల్లో అవగాహన కల్పించటం ద్వారా ఉన్నత విద్యపై మరింత ఆసక్తి పెరుగుతుందని, సిఏ కోర్సుపై ఆసక్తి ఉన్న విద్యార్థులు, ఈ కోర్సు ద్వారా అతి తక్కువ ఫీజులతో త్వరితగతిన జీవితంలో స్థిరపడొచ్చని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వపు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కె. పుష్పేంద్ర, అర్థశాస్త్ర అధ్యాపకులు, కోలా కృష్ణ కిషోర్, డా.సి.వాసుదేవులు నాయుడు, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు, ఎన్.వరలక్ష్మి, పి.శ్యామ్ కుమార్, పౌరశాస్త్ర అధ్యాపకుడు డా.సి. ఎల్.చెన్నా రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలను నివారించేందుకు
# వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వ నియ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు తప్పవు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో మాతృ మరణాలను నివారించేందుకు వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నియ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు ఉంటాయని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ లో ని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా చెన్నూరు చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించి సి.ఆర్. రెడ్డి హాస్పిటల్, గూడూరు లో చోటుచేసుకున్న మాతృ మరణంపై స్పందిస్తూ, హాస్పిటల్లో ముఖ్యంగా జనరల్ మెడిసిన్ విభాగంలో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులను, గైనకాలజిస్ట్ లను, అనస్థీసియా, ఆసుపత్రికి తగినంత వైద్య సిబ్బందిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా నియమించుకోవాలని ఆదేశించారు. ఇకపై సిఆర్ రెడ్డి ఆసుపత్రి నందు మాతృ మరణాలు చోటుచేసుకుంటే హాస్పిటల్‌ను సీజ్ చేస్తామని, అలాగే, సదరు ఆసుపత్రి యాజమాన్యంపై రూ.3 లక్షల జరిమానా విధిస్తూ జిల్లా వైద్య అధికారికి ఆదేశాలు జారీ చేయాలని. అదేవిధంగా, జిజిహెచ్ నెల్లూరు లో జరిగిన మాతృ మరణంపై ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను వివరణ రాతపూర్వకంగా సమర్పించవలసిందిగా ఆదేశించారు. సంబంధిత ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారుల నుండి మరణాల కారణాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాతృ మరణాలకు గల కారణాలను ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇకపై మాతృ మరణాలు జరగకుండా, ప్రతి గర్భిణీ స్త్రీని హై రిస్క్ ప్రెగ్నెన్సీగా ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు, సహకారాలు సమయానికి అందించాలంటూ ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలను ఆదేశించి రాబోవు కాలం లో ఇలాంటి సంఘటనలు జరిగితే సంబందిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణనాయక్, %ఐ×ూ% డాక్టర్ శాంతకుమారి, %ఐూఱూ% డాక్టర్ శైలజ, గూడూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పద్మ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్, ఐసిడిఎస్ పీడీ వసుందర భాయి, సిడిపీఓలు, ఆర్.ఎం.ఓ బ్లడ్ బ్యాంక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, గూడూరు ఏరియా హాస్పిటల్, నెల్లూరు జిజిహెచ్ వైద్యాధికారులు, గూడూరు సి.ఆర్. రెడ్డి హాస్పిటల్ వైద్యులు యాజమాన్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు వెంకటరెడ్డి
## చొరవతో మంచినీటి సమస్యకు పరిష్కారం



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోనిచదళ్ల గ్రామంలో గత కొన్ని రోజులుగా వాటర్ ట్యాంక్ పైపులు పూర్తిగా పాడైపోవడంతో తాగునీరుకు గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్న సమయంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు చదళ్ల వెంకటరెడ్డి చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో సంప్రదించి గ్రామానికి తాగునీరు సమస్య శాశ్వత పరిష్కారం కోసం నూతనంగా పైపులైను వేయించి గ్రామానికి తాగునీరు ట్యాంకు మోటార్ పైపుల ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు ,వెంకటరెడ్డి చొరవ పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## జీతాలు సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో ప్రతి నెలా జీతభత్యాలు ఆలస్యమవడంతో ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేతనాలు సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వర్సిటీకి విచ్చేసిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ వేతనాలు సరైన సమయంలో అందకపోవడంతో ఉద్యోగులు ఈఎమ్‌ఐలు, బ్యాంకు రుణాలు కట్టలేక అపరాధ రుసుముతో చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చుశారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీరో వన్ జీరో (010) బడ్జెట్ కింద జీతభత్యాలు అందిస్తున్నారని, అదే ప్రాతిపదికన వర్సిటీలో పనిచేస్తున్న ఉద్యోగులకు అందజేయాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో వర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ గురకొండ, సెక్రెటరీ ఎన్ సుబ్రమణ్యం, సభ్యులు ఉన్నారు.

## పివికేఎన్ ప్రభుత్వ కళాశాలలో జీఎస్టీ వారోత్సవాలు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పివికెఎన్ ప్రభుత్వ కళాశాలలో జీఎస్టీ వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంచేందుకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. జీవనజ్యోతి ఈ ర్యాలీని బుధవారం ప్రారంభించారు. ర్యాలీ కళాశాల ప్రాంగణం నుండి గిరింపేట సర్కిల్ వరకు సాగి విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు "జీఎస్టీ – దేశ అభివృద్ధికి బలమైన పునాది", "పన్ను చెల్లించడం ప్రతి పౌరుని కర్తవ్యము" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... జీఎస్టీ ద్వారా పారదర్శక పన్ను విధానం అమలు అవుతోందని, ప్రజలందరూ దీని ప్రాముఖ్యతను తెలుసుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సామాజిక బాధ్యతను చాటుతూ ప్రజల్లో ఆర్థిక అవగాహనను పెంచడం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## మానసిక స్థితిపై అవగాహన



**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాలలో కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ మ్.లలిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమ్మ తిమ్మయ్య పల్లి స్కూలులో ప్రపంచ మానసిక స్థితిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ లలిత మాట్లాడుతూ శరీరక ఆరోగ్యం తో పాటు,మానసిక,మనో ఆరోగ్యం కూడా ఎంతో కీలకం అని వెల్లడించారు.సరియైన రీతిలో మనం దాని సవరించుకునే అవకాశం ఉందని,సులువైన పద్ధతి ద్వారా మన వాటిని రోజు వారి పనిలోనూ వాటిని మార్చుకునే మెలుకువలు తెలియజేసారు. తరువాత ర్యాలీ నిర్వహిచారు. ఫాస్ట్ ఫుడ్ వద్దు,ఇంటి భోజం ముద్దు, మత్తు పదార్థాలకు బానిసలు అవ్వకుండా జాగ్రత్త వహించాలి, దూరదర్శన్ని చూడవద్దు, ఆటలు ముద్దు. జంక్ ఫుడ్ వద్దు, తాజా పండ్లను తినండి, కూల్డ్రింక్స్ వద్దు, తాజా పల్ల రసలు తాగాలి అంటూ విద్యార్థుల ద్వారా ర్యాలీ నిర్వహించారు. పిల్లలకు ఎలాంటి కారిక్రమాలు చేయడం సంతోషగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, ఉపాధ్యాయులు,వైద్య శాఖ అధికారులు, సచివాలయము అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సెమీస్‌కు చేరిన చిత్తూరు జట్టు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానం వేదికగా జే-శాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు సెమీస్ కు చేరింది. మంగళవారం పటిష్టమైన అనంతపురం జట్టుపై గెలుపొంది సెమీస్ కు దూసుకెళ్లింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 15 ఓవర్లలో రెండు వికెట్లు నష్టపోయి 130 పరుగులు చేసింది. చిత్తూరు జట్టులో వెంకీ(స్మై లైన్ రిపోర్టర్) 64(27) పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడారు. అనంతరం ఛేదనకు దిగిన అనంత జట్టు 15 ఓవర్లకు 120 పరుగులకే పరిమితమై 10 పరుగులు తేడాతో ఓటమిని చవి చూసింది. శ్రీకాళహస్తి నుంచి ఉమ్మడి చిత్తూరు జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాశక్తి రిపోర్టర్ కామేష్ 3 ఓవర్లలో కేవలం 13 పరుగులే ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక భూమిక పోషించాడు. చిత్తూరు బుధవారం ఉదయం నెల్లూరు జట్టుతో సెమీస్ లో తలపడుతుంది. చిత్తూరు జట్టు తన మొదటి మ్యాచ్ లో విజయనగరంపై ఘన విజయం సాధించింది. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల చిత్తూరు టీమ్ ను అభినందించారు.

## మహిళలకు కుట్లు శిక్షణా కేంద్రం ప్రారంభం



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** మండలంలో ఆర్ఎస్ఈటిఐ, సర్ప్ –డిఆర్డిఏ ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పేడు తహసీల్దారు ఎం భార్గవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఏర్పేడు 1,2 గ్రామ సమాఖ్యలలో 35 మందిని ఒక బ్యాచ్గా ఏర్పాటు చేసి ఎంపీడీవో కార్యాలయం వద్ద టైలరింగ్ శిక్షణ ఇస్తారు. మండల టిడిపి అధ్యక్షులు నాగరాజా నాయుడు మాట్లాడుతూ ఇలాంటి మహిళలకు స్వయం ఉపాదిని కల్పించే శిక్షణ కార్యక్రమాలు ఇంకా ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేసి మహిళలని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ బొడుగు బాల గురునాథం యాదవ్, మండల మహిళా నాయకురాలు కృష్ణవేణి, ఆర్ఎస్ ఈటిఐ డైరెక్టర్ సీసీలు ఏపిఎం ఆదినారాయణ హాజరయ్యారు. యూనియన్ నియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జిల్లా ప్రగతిపై డిఆర్డిఏ పీడీ సమీక్ష సమావేశం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** డిఆర్డిఏ సమావేశపు మందిరిలో పథక సంచాలకులు డిఆర్డిఏ పీడి శ్రీదేవి బుధవారం ఏపీఎంలకు సీసీలకు జిల్లా ప్రగతిపై అన్ని సబ్జెక్టుల మీద రివ్యూ చేయడమైనది. బ్యాంకు లింకేజ్ మైక్రో క్రెడిట్ అన్యువల్ యాక్షన్ ప్లాన్ సప్లమెంటరీ ఎంసిపి, స్త్రీ నిధి, ఉన్నతి, ఉమెన్ లెడ్ ఎంటర్ప్రెనర్ ఇన్స్టిట్యూషన్ బిల్డింగ్, లైవ్ స్టాక్ ఆక్వా కల్చర్, మురింగా ప్లాంటేషన్ పై వాటిపై క్లస్టర్ వైజ్‌గా మండల వారీగా ప్రోగ్రెసివ్ రిపోర్ట్స్ పై రివ్యూ జరిపారు. ఈ సమావేశానికి అందరూ డీపీఎంలు, ఏజీఎం స్త్రీనిధి వారు రివ్యూ నందు పాల్గొనడం అయినది. ఈ ఆర్థిక సంవత్సరానికి స్త్రీనిధి ద్వారా జిల్లాలో 346 కోట్లు రుణాలు, ఉన్నతి ద్వారా 20 కోట్లు, సామాజిక పెట్టుబడి నిధి ఎం సి పి ద్వారా 6 కోట్లు మంజూరు చేయాలని, పై వాటిని ప్రజలలోకి తీసుకెళ్లి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక కాణిపాకం దేవస్థానం కమిటి బోర్డు సభ్యులుగా కుప్పం నుండి ఇద్దరికి అవకాశం





**కుప్పం, మేజర్‌న్యూస్:** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులను కూటమి ప్రభుత్వం బుధవారం నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసింది. పాలక మండలికి 16 మంది సభ్యుల నియామకం చేసింది.దీంట్లో జనసేనకు 2, బీజేపీకి 1 కేటాయించారు.కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులలో కుప్పం నియోజకవర్గంలో ఇద్దరుకి శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం పాలకమం దలిలో అవకాశం కల్పించింది. కుప్పం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ బి.వి.నరేష్ కు,నూలుకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు వసంతమ్మకు అవకాశం కల్పించింది. ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడుకు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు సహకరించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు లకు, నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుప్పం పట్టణ ప్రజలు,నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** విద్యార్థులు ఒత్తిడిని జయించి ఉన్నత లక్ష్యం కోసం ఆత్మస్థైర్యముతో ముందు కెళ్లాలని డాక్టర్ అనుపమ పిలుపుని చ్చారు. బుధవారం భవాని నగర్ కూడలిలోని గీతం హైస్కూల్లో ఒంటరి తనం, యాంగ్జైటీ సూసైడ్ అంటే అంశాలపై లైన్స్‌క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి ఆధ్వర్యంలో విద్యాసంస్థల అధినేతలతో కలిసి ఆమె అవగాహన కల్పించారు. విద్యార్థులలో డిప్రె షన్ ఎక్కువగా ఉంటుందని, వారిలో ఒంటరితనం, భయం, నిరాసక్త తను పారదోలి చేరుకోవాల్సిన గమ్యస్థానాన్ని ఎంచుకోవాలన్నారు. గేట్ కళాశాల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సహజం గా విద్యార్థులలో 26 నుంచి 60 శాతం వరకు డిప్రెషన్లో ఉండేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, విద్యలో ఒకటి పదే వారిలో ఒత్తిడి ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపీనాథ్, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ మక్కిన భాస్కర్, లైన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి అధ్యక్షులు బండి మధుసూదన రెడ్డి, చక్రపాణి, పురుషోత్తమ నాయుడు, శంకర్, రామారావు, రామచంద్ర రెడ్డి, ఎస్ రత్న శేఖర్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అశ్వద్ధనారాయణ కళ్యాణోత్సవం



**పెళ్ళకూరు మేజర్‌న్యూస్:** మండలం లోని చిల్లకూరు గ్రామం వైస్సార్ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ప్రభావతమ్మ దంపతులు ఆధ్వర్యంలో అశ్వద్ధ నారాయణ కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. గ్రామంలో ఉన్న నాగర్పమ్మ ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు వేసి అందంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు నడుమ వేద పండితులు మహా హోమం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ధూప దీప నైవేద్యములు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, గ్రామస్తులు వెంకటసుబ్బారెడ్డి, శ్రీరాముల రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూకు పూర్తిస్థాయిలో వీసీని నియమించాలి

**– పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మనికి విద్యార్థి సంఘాల నేతలు విజ్ఞప్తి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూకు వెంటనే పూర్తి స్థాయిలో వీసీని నియమించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు బుధవారం వర్సిటీని సందర్శించిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ రామాంజనేయులుకు వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలు గడిచినా ఎస్వీ యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ చాన్సలర్ నియమించకపోవడం సిగ్గుచేటని, ఇది విద్యార్థి సమాజంపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే శాశ్వత వైస్ చాన్సలర్ ను నియమించడంతో పాటు, ఖాళీగా ఉన్న రెక్టార్ పదవిని ఎస్సీ వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే నాన్ టీచింగ్ (డీఈ) పదవిని తక్షణమే భర్తీ చేయాలని కోరారు. రూసా, పర్స్ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించి, గత కొన్నేళ్లుగా జరుగుతున్న అవకతవకలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్, పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి హెచ్ లోకేష్, ఏపీ విద్యార్థి హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ముని, ఎన్ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు హరినాయక్, విద్యార్థి నాయకులు మహేష్, లిఖిత్, సాయి, పూర్ణరెడ్డి, పవన్ పాల్గొన్నారు.

## ఘనంగా రబి విత్తన దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో బుధవారం ఘనంగా విత్తనాల దినోత్సవాన్ని నిర్వహించారు. రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ సుమతి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విత్తన దినోత్సవ కార్యక్రమం ఆవశ్యకతను రైతులకు తెలియజేశారు. రైతులు అధిక దిగుబడినిచ్చే వివిధ పంటలకు సంబంధించిన రకాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచనలను ఇచ్చారు. విత్తన దినోత్సవము కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే.జాన్ విత్తన ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు. రబీ మాసంలో వేసుకునే ప్రధాన పంటలైన వేరుసెనగ, నువ్వులు, చిరుధాన్యాలు పంటలకు సంబంధించిన రకాల విత్తన నమూనాలను ప్రదర్శనకు ఏర్పాటు చేశారు. వేరుశనగ పంటలో వివిధ రకాల లక్షణాల గురించి ఆయన తెలిపారు. వేరుశనగ విత్తనోత్పత్తిలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన మెలకువలు గురించి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి.రూపేష్ కుమార్ రెడ్డి రైతులకు తెలియజేశారు. అలాగే వేరుశనగ పంటలో ఆశించే చీడపీడలు గురించి, వాటి నివారణ చర్యలు గురించి తెగుళ్ల విభాగానికి చెందిని శాస్త్రవేత్తలు మాట్లాడారు. చిరుధాన్యాల పంటలైన రాగి, సజ్జ, కొర్రలో పాటించాల్సిన యాజమాన్యం మెలుకువలు, రబీలో వేసుకునే అన్ని ప్రధాన పంటలలో సమగ్ర కలుపు యాజమాన్య పద్ధతులపై రైతులకు విపులంగా తెలియజేశారు.

**రైతులకు విత్తనాలు పంపిణీ...**

కార్యక్రమంలో భాగంగా మినుములోని టీబీజీ 104 – 129 అలసందలో టి.పి.టి.సి. 29వ రకము, అనపలో టి.ఎఫ్.బి–2, రాగిలో వకుల తిరుమల రకాల విత్తనాలను రైతులకు అందజేశారు. అందించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మురళీకృష్ణ, కే. విశ్వనాథ్, డాక్టర్ వై. అమరావతి, డాక్టర్ ఎం. శాంతిప్రియ, డాక్టర్ పి.మహేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# అందరికీ ఆరోగ్యమస్తు.. ఆరోగ్యమే మహాభాగ్యం

**కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్తపరీక్షా శిబిరం ప్రారంభం**

**ప్రతి ఒక్కరూ భవ్య హెల్త్ సర్వీసెస్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, భవ్య హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమం భాగంగా 49 రకాల ఉచిత రక్తపరీక్షల శిబిరం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా కుప్పం పట్టణం, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలకు పూర్తిస్థాయి ఆరోగ్యసేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ ఉపాధ్యక్షుడు, కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిఎస్. మునిరత్నం, పికెఎం. యూడిఏ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగా సంజీవిని కార్యక్రమం ద్వారా ఇప్పటికే కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. భవ్య హెల్త్‌సర్వీసెస్ ప్రతినిధులు మాట్లాడుతూ యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమం ద్వారా మొత్తం 90వేల మందికి 49 రకాల ఉచిత రక్తపరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక హెల్త్ మొబైల్‌వ్యాన్ వెళ్లి ప్రజల గడప వద్ద సేవలను అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్.మునిరత్నం, పిఎంకె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు, కడపిడి వికాస్ మరమ్మత్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం పురపాలకసంఘం అధ్యక్షులు సెల్వ రాజు, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వేణు, బెస్తకుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తీరుమగల్, పట్టణటిడిపి అధ్యక్షులు వెంకటేష్, కుప్పం, శాంతిపురం, గుడుపల్లి మండలాల టిడిపి అధ్యక్షులు రాజగోపాల్, ఉదయ్‌కుమార్, సుబ్రహ్మణ్యం, కడ అడ్వైసరి కమిటీ సభ్యులు రాజ్‌కుమార్, సతీష్, ఏఎంసీ చైర్మన్ జిఎం. రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి తులసినాథ్, నియోజకవర్గ జనసేన ఇన్చార్జి నరేష్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## పశువైద్య చికిత్స బోధన సదస్సు ప్రారంభం

**పశువైద్యంలో స్పెషలిలైజేషన్ చాలా అవసరం**

**విద్యార్థులు ఆధునిక టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని : మాజీ విసి డాక్టర్ ఎస్.తిలగర్**

**పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు ఏఐ పాత్ర చాలా ఉంది : విసి జేవి రమణ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక యుగంలో పశుపక్షాదులకు అందించాల్సి మెరుగైన వైద్యసేవలు, శస్త్రచికిత్సలకు పశువైద్యంలో స్పెషలిలైజేషన్ చాలా అవసరమని





తమిళనాడు వెటర్నరీ యూనివర్శిటీ మాజీ వీసీ డాక్టర్ ఎస్.తిలగర్ అన్నారు. ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీలో పశువులకు సంక్రమించే వ్యాధులు, నిర్ధారణ, నివారణ, శస్త్ర చికిత్సలపై రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రొఫెసర్ కే.వీరబ్రహ్మయ్య అధ్యక్షతన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు వెటర్నరీ యూనివర్శిటీ మాజీ వీసీ డాక్టర్ తిలగర్ హాజరుకాగా, ప్రత్యేకఅతిథిగా ఎస్వీ వెటర్నరీయూనివర్శిటీ వీసీ జేవీ రమణ, ప్రొఫసర్ ప్రతాబన్లు పాల్గొన్నారు. ఎస్వీ వెటర్నరీ చికిత్స, టీచింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి 14 రాష్ట్రాల నుండి సుమారు 25 పశువైద్య కళాశాలలకు చెందిన 250 పశువైద్య విద్యార్థి, విద్యార్థినులు హాజరయ్యారు. ముందుగా ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జాతీయ సదస్సును జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథి ప్రొఫెసర్ తిలగర్ మాట్లాడుతూ పశువైద్యంలో స్పెషలిలైజేషన్ అవసరమని, బేసిక్ సైన్సుతో సంబంధమైన పరిశోధనలు పశువైద్యంలో చాలా అవసరమన్నారు. పశువైద్య విద్యార్థి, విద్యార్థినులు స్కిల్‌తో పాటు ఆధునిక టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని, పశుశస్త్ర చికిత్సలలో ఆధునికమైన విజ్ఞానాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. వీసీ జె.వి.రమణ మాట్లాడుతూ పశువులలో వచ్చే వ్యాధుల నివారణకు ఆర్టిఫిషల్ ఇంటిలెజెన్స్ పాత్ర చాలా ఉందన్నారు. ఎస్వీ వెటర్నరీ యూని వర్శిటీలో పశువైద్య చికిత్స, బోధన విభాగము ద్వారా ఆధునిక పద్ధతులలో పశువులలో వచ్చే వ్యాధుల నిర్ధారణ, చికిత్స, శస్త్రచికిత్స సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్ ప్రతాబన్ మాట్లాడుతూ శస్త్ర చికిత్స విభాగం, డయాగ్నోసిస్ విభాగం ప్రాముఖ్యత, వ్యాధినిర్ధారణ విభాగాలపాత్ర అవసరమన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ వి.వైకుంఠ రావు మాట్లాడుతూ పశువుల వ్యాధులు ప్రారంభదశలో వ్యాధి నిర్ధారణ చేయుటవలన సంభవించు ఉపయోగాలను వివరించారు. పశువైద్య కళాశాల, తిరుపతి అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ పి.జగపతి రామయ్య మాట్లాడుతూ ఈ జాతీయ సమావేశం ద్వారా విద్యార్థులు ఆధునిక పద్ధతిలో వ్యాధి నిర్ధారణ, చికిత్స, నివారణచర్యలను నేర్చుకోవాలన్నారు. ఆప్తమాలజి సేవలను పశువైద్య చికిత్స, బోధన విభాగంలో ఆధునిక పద్ధతులలో సమకూర్చాలని విశ్వవిద్యాలయ వీసీను కోరారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రొఫెసర్ వీరబ్రహ్మయ్య వ్యవహరించారు. అనంతరం పశువైద్య, శస్త్రచికిత్సలకు సంబంధించిన బుక్లను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ రఘునాథ్, ప్రొఫెసర్ ఎన్. ధనలక్ష్మి, ప్రొఫెసర్ ఎస్.భారతి, డాక్టర్ నస్రీన్, వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు.

## ముక్కంటి ఆదాయం రూ.2కోట్లు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో బుధవారం హుండీలెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆగస్టు 30 నుంచి బుధవారం వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.2,18,65,233 హుండీ ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. హుండీలో 51 యుఎస్ఏ, 59 మలేషియా దేశాలకు చెందిన నాణేలతోపాటు ఇతర దేశాలకు చెందిన 41నాణెములు ఉన్నట్లు తెలిపారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి బాపిరెడ్డి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణి కుమార్ లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## ప్రాచ్య పరిశోధనసంస్థను సందర్శించిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలోని ప్రాచ్య పరిశోధన సంస్థను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పి.రామాంజనేయుల బృందం బుధవారం సందర్శించింది. సంస్థలో భద్రపరచబడిన ప్రాచీన రాతప్రతులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తాళపత్ర, కాగితప్రతుల్లో నిక్షిప్తం చేసిన జ్ఞానసంపదను, లిపులు, అందమైన అక్షరాలు తీర్చడంలో మన ప్రాచీనులు కనబరచిన నైపుణ్యాన్ని సంస్థ సంచాలకులు ఆచార్య పీసీ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. మన ప్రాచీన జ్ఞానాన్ని సంరక్షిస్తున్న సంస్థ అభివృద్ధిని, నవీనీకరణను ప్రపంచం అంతా తెలుసుకునేలా ప్రచారం చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో ఈ తాళపత్రాల గొప్పదనాన్ని తెలుసుకునే వీడియో రూపొందించాలని సంచాలకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ బృందం సభ్యులు నక్కా ఆనందబాబు గారు, విష్ణుకుమార్ రాజు, రామాంజనేయులు, వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు పాల్గొన్నారు.



### జిల్లాలోని వివిధ సంక్షేమ వసతి గృహాలను, అంగన్వాడి కేంద్రాలను, ఓవర్ హెడ్ ట్యాంకులను

## మండల ప్రత్యేకాధికారులు తనిఖీలు చేయండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని వివిధ మండల ప్రత్యేక అధికారులు, వివిధ సంక్షేమ వసతుగృహాలను, అంగన్వాడి కేంద్రాలను, ఓవర్‌హెడ్ ట్యాంకులను క్షేత్రస్థాయిలో మాసానికి రెండుసార్లు తనిఖీలు చేసి సమస్యలను గుర్తించి నివేదికలను తయారుచేసి సంబంధిత హెచ్ఓడీలకు అందజేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారాజిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల సమస్యలపై దృష్టి సారించాలి ఎస్సి, ఎస్టి, బిసి, కేజీబివి వసతి గృహాలలో త్రాగునీరు, మరుగుదొడ్లు సమస్యలపై తనిఖీలు నిర్వహించి నివేదికలను మండల ప్రత్యేక అధికారులు సిద్ధం చేయాలని ఆదేశించారు నిధులకు ఎలాంటి కొరత లేదని, అంగన్వాడి కేంద్రాలకు రూ.10లక్షలు, వివిధ వసతిగృహాల అభివృద్ధి చేయడానికి రూ.20లక్షలు నిధులు మంజూరు చేయడానికి, కృత నిశ్చయంతో ఉన్నామని అందుకు కావలసిన నిధులు 15కమిషన్, జడ్పీ నిధుల నుంచి అందజేయడానికి చర్యలు చేపడుతామన్నారు. వసతి గృహాలు తనిఖీ చేసినప్పుడు సంక్షేమ వసతి అధికారి, ఉన్నాడా లేడా, పిల్లలకు మౌలిక వసతులు ఉన్నాయా లేవా గుర్తించాలని, పిల్లలు ఎలా చదువుతున్నారు, ప్రోగ్రెస్ రిపోర్టర్లను పరిశీలించాలని ఆదేశించారు. వసతి గృహాలలో శానిటేషన్ పరిశీలించి అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. సంక్షేమ వసతు గృహాలలో వంట గదిలను పరిశీలించాలన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలుపనితీరు ఎలా ఉన్నది, పిల్లలకి ఇచ్చే పౌష్టికాహారం పరిశీలించాలని ఏవైనా లోపాలు ఉంటే నివేదికల రూపంలో సిద్ధంచేయాలని ఆదేశించారు. రాబోయే కాలంలో జిల్లాలో పకృతి వైపరీత్యాల వల్ల వర్షాలు అధికంగా వస్తాయని, గ్రామాలలో ఓవర్‌హెడ్ ట్యాంకును పరిశుభ్రంగా ఉండే విధంగా, జెసిబితో ముళ్ళ పొదలను చెత్తను తొలగించాలని అందుకు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నయా లేదా పరిశీలించాలని ఆదేశించారు. పూతలపట్టు మండలంలో పేటమిట్ట వద్ద అంగన్వాడి కేంద్రానికి ఫ్యాను, తాగునీటి పైపులైన్లు పనులు చేపట్టాలని ఆదేశించారు, బంగారు పాల్యం వై.బండపల్లి అంగన్వాడి కేంద్రంలో లీకేజ్ జరుగుతున్న విషయాన్ని స్పెషల్ ఆఫీసర్ తెలపగా వెంటనే నిధులు మంజూరు చేశారు, బైరెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రాన్ని మరమ్మత్తు పనులకు ఆమోదం తెలిపారు, స్వచ్ఛభారత్ అమలులో భాగంగా చౌడేపల్లి అంగన్వాడి భవనానికి, గంగాధర్ నెల్లూరు నందు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మరమత్తు పనులకు ఆమోదం తెలిపారు. గుడిపల్లి, పీహెచ్‌సెంటర్ నందు, తాగునీటి పైపులైన్లు, మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంక్ పనులను ఆమోదించారు. ఈ సమస్యలు పరిష్కరించరా లేదా ఏ దశలో ఉన్నాయో, ఆర్థిక సంబంధించిన సమస్యల, లేక ఆర్థికేతర సమస్యల గుర్తించాలని ఆదేశించారు. ఈ సమస్యలు పరిష్కారంపై త్వరలో జిల్లా స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు.

# రెవెన్యూ అక్రమాలపై కలెక్టర్ గారు... స్పందించండి

(మొదటి పేజీ తరువాయి)

**ఎకరాకు పర్సెంటేజ్ ఇవ్వాల్సిందే..** తిరుపతి జిల్లా పరిధిలో రైతులైనా, రియలెస్టేట్ వ్యాపారులైనా సరే ముందుగా క్రయ విక్రయాలకు సంబంధించి ముందుగా రెవిన్యూ అధికారుల పర్మిషన్ తీసుకోవాల్సిందే. తమ భూములు అమ్ముకోవాలన్నా కొనాలన్నా వారికి ఎకరాకు వారడిగిన పర్సంటేజీ నవ్వుతూ ఇచ్చుకోవాలి. బేరసారాలకు తావుండదు. అయ్యగారి నోటి నుంచి పర్సెంటేజ్ ఎంత అని ఒకసారి బయటకు వచ్చిందంటే ఇక అంతే దానికి తిరుగుండదు. ఎవరు చెప్పినా చెప్పిన మాటను వెనెక్కి తీసుకోరు ఇందులో జాతీయ, రాష్ట్ర రహదారుల భూములకైతే మరింత రేటు ఉంటుంది. ఈ పర్సంటేజీలు ఆ భూముల ధరలను బట్టి స్వయంగా వాళ్లే నిర్ణయిస్తారు. అక్కడి భూముల ప్రస్తుత ధరలు, భవిష్యత్తులో ఆ ప్రాంత అభివృద్ధి అవన్నీ దృష్టిలో పెట్టుకుని ఆ భూములకు వారే పర్సెంటేజ్ నిర్ణయిస్తారని అంటున్నారు. అంతేకాకుండా బహిరంగంగానే తమ పర్సెంటేజీ ఇవ్వాలని బెదిరిస్తారు. అంత ఇవ్వలేమంటే, భూమి అమ్మార ఇమ్మని బెదిరిస్తారని, సాధ్యం కాదంటే భూములను 22ఏ జాబితాలో చేర్చేస్తారని వాపోతున్నారు.

**22 ఏ రద్దు చేసుకున్న గత పాలకులు...** అయిన వారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో అనే సామెత అందరికీ తెలుసు, ఈ సామెతను నిజం చేస్తూ గత పాలకులు తమ వారికి 22 ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములపై దానిని తొలగించి తమ వాటాలను తాము తీసుకున్నారనే ఆరో పణలు ఉన్నాయి. ఒక్క తిరుపతిలోనే ఇలా వందల ఎకరాలు 22ఏ నిషేధిత జాబితా నుంచి బయటపడ్డాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని వేల ఎకరాలు,ఎన్ని లక్ష ల ఎకరాలు 22 ఏ జాబితా నుంచి బయటపడ్డాయో వారికే తెలియాలి. అయితే నిజంగా 22 ఏ పరిధిలోకి రాని భూ యజమానులు తమకు కూడా న్యాయం చేయాలని రెవిన్యూ అధికారుల అవినీతికి తాము బలైపోయామని నెత్తినోరు మొత్తుకున్నా వారి గోడు పట్టించుకొనే నాధుడే లేరు. ఇక్కడ కూడా పర్సెంటేజీల దాడి జరగడంతో చేసేది లేక మిన్నకుండిపోవలసిందే.

**కూటమి ప్రభుత్వం స్పందించాలి....** గత ప్రభుత్వ పాలకులు, రెవిన్యూ అధికారులు అనుసరించిన అవినీతి, అక్రమాల వల్ల నష్టపోయిన భూ యజమానులు ఇప్పటికీ న్యాయస్థానాల చు ట్టూ తిరుగుతూనే ఉన్నారు. గతంలో తమ భూములు స్వయార్జితమా , పితృతార్జితమా పక్కా భూములేనని రెవిన్యూ అధికారులు ఇచ్చిన రికార్డులున్నా, ట్రిబ్యునల్ తీర్పులు ఉన్నా, జిల్లా కలెక్టర్ల ఆదేశాలున్నా సరే.. వాటిని 22ఏ నిషేధి జాబితాలో చేరుస్తున్నారు. నిషేధి జాబితాలో చేర్చాక ముందు వాటిని అమ్ముకున్న వారు అప్పుడు రోడ్డున పడ్డారు. ఈ భూములను కొన్న పేద, మధ్య తరగతి ప్రజలు భూ యజమానిపై యుద్ధానికి వెలుతున్నారు. కేసులు పెడుతు న్నారు. తమను నమ్మించి మోసం చేశారంటూ వారు చేస్తున్న ఫిర్యాదులతో అటు భూ యజమానితో పాటు ఇటు కేసులు పెట్టిన వారు కూడా పోలీస్ స్టేషనల్ల,న్యాయ స్థానాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇందులో వాస్తవాలను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాల్సి వుంది. గత 20 ఏళ్లలో నిషేధిత జాబితాలో చేరని భూముల రికార్డులను పరిశీలించి వారికి న్యాయం చేయాల్సి వుంది. రేకుంటే ఆ భూ యజమానులకు ఆత్మహత్యలు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని వాపోతున్నారు.

**సీఎం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి....** దీనిపై గతంలో సీఎం చంద్రబాబు నాయుడు 22ఏ నిషేధి జాబితాలో ఉన్న భూములకు విముక్తి కల్పిస్తామని హామీ ఇచ్చారని ఆయన ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని భూ యాజమానుల కోరుతున్నాడు. ఇప్పటికే తాము ఆర్థికంగా చితికిపోయామని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తే పేద, సామాన్య రైతులు ఊపిరి పీల్చుకుంటారని అంటున్నారు. లేకుంటే తమ జీవితాల్లో అంధకారం నెలకొంటుందని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

**అటవీశాఖ భూములను రెవెన్యూలో ఉన్నట్లు చూపిస్తారు**

అటవీశాఖ పరిధిలోని భూములను రెవెన్యూలో ఉన్నట్లు చూపిస్తారు, పక్కరాష్ట్రాలకు చెందిన వారికి పట్టాలి చేస్తారు. ఇలా వేల ఎకరాల భూములను వారికి అనుకూలంగా ఉన్నవారికి బుట్టచేపుతున్నారు రెవెన్యూ ఉద్యోగులా.. మజాకా అనిపించుకుంటున్నారు ,రెవెన్యూ అధికారుల తీరుతో జిల్లా ఉన్నతాధికారులూ అవాక్కయి పోతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో అటవీ భూములకు నకిలీ పట్టాలను సృష్టించినట్లుగా తెలుస్తోంది. దీనిపై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో విచారించగా ఈ వ్యవహారం బయటపడింది.

# వర్సిటీలో కాగ్ నివేధికపై పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమీక్ష






**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్అకౌంట్స్ కమిటీకాగ్ నివేధికపై సమీక్షించింది. బుధవారం వర్సిటీపరిపాలనా భవనంలోని సెనేట్‌హాల్లో వర్సిటీ అధికారులతో అకౌంట్స్ కమిటీ పలు రాజ్యాంగ బద్ధత కలిగిన, శాసనసభ, శాసనమండలి సభ్యులతో కూడిన ఈ కమిటీ రాష్ట్రంలో తొలిసారి ఎస్వీయూ పరిశీలించి కాగ్ నివేదికపై సమీక్షించింది. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర పబ్లిక్అకౌంట్స్ కమిటీ అధ్యక్షులు పి.రామాంజనేయులు పాల్గొని వర్సిటీలో జరుగుతున్న పరిణామాలపై అధికారులతో పూర్తి స్థాయిలో చర్చించారు. ఇందులో ప్రధానంగా మొత్తం 24 అంశాలతో కూడిన నివేదికను ఛైర్మన్ చర్చించారు. ఉద్యోగ, ఉపాది, నైపుణ్యాభివృద్ధిని మెరుగు పరిచే ఉద్యోగ మేళాలు, నూతన విద్యా విధానం -2020 అమలు, కొత్త యుజి కోర్సుల్లో వేశానికి అవకాశాలు కల్పించడం, విద్యార్థుల ఫీల్డ్ ప్రాజెక్టులపై దృష్టి, నాణ్యమైన బోధనా సిబ్బంది నియామకం, విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల్లో మౌలిక సదుపాయాల, పరీక్షా ఫలితాల జాప్యం, అనుబంధ కళాశాలల్లో ఐక్యుఏసి, ఆటస్థలాలు, ప్రయోగశాలల ఏర్పాటు, విశ్వవిద్యాలయానికి వచ్చిన నిధుల వినియోగం, రూసా 2.0 ప్రకారం మౌలిక వసతుల కల్పనలో ప్రగతి వంటి విషయాలను కమిటీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధిపై పవర్ పాయింట్‌తో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ సభ్యులు ఆనందబాబు, రాధాకృష్ణ, అశోక్ కుమార్ రెడ్డి, జయనాగేశ్వర రెడ్డి, లలిత కుమారి, శ్రీరామ్ రాజగోపాల్, విష్ణుకుమార్ రాజు, వర్సిటీలోని ప్రిన్సిపాళ్లు, అధికారులు పాల్గొన్నారు.

# జేసీ ఎం.బాబుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తిలో 30 ఏళ్లు సేవ చేయడంతో పాటు 17 ఏళ్లుగా శిక్షకుడిగా పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ కల్పించడంతో పాటు పలు సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్న తిరుపతికి చెందిన జేసీ ఎం.బాబుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు (గురుతేజం జీవన సాఫల్య పురస్కారం) లభించింది. ఈ మేరకు రెవిన్యూ భవనంలో చిత్తూరు ట్రాఫిక్ సిఐ నిత్యబాబు, అంతర్జాతీయ సేవా సంస్థ సీఈఓ డాక్టర్ యు.వి.రత్నం, యం.వి. కేశవరెడ్డి స్మారకఫౌండేషన్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, ఉషోదయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు ధనాసి ఉషారాణి జెసి బాబుకు అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. వారు ఆయన సేవలను ప్రశంసించారు.



# కుప్పం ఎన్ఆర్జీఎస్‌లో భారీ పెనాల్టీ

**కుప్పంలో సామాజిక తనిఖీ బహిరంగ సభ**

**రూ.2.65లక్షలు అవినీతిని గుర్తించిన ఆడిటింగ్ అధికారులు**

**కుప్పంలో పక్కదారి పడుతున్న ఉపాధి హామీ పథకం**

**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి ప్రాతినిథ్ వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలోని నియోజకవర్గ కేంద్రం కుప్పం మండలంలో ఆడిటింగ్ అధికారులు 2 లక్షల 65 వేలు అవినీతి జరిగినట్లు గుర్తించారు.జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి.డి రవి కుమార్, కుప్పం క్లస్టర్ ఎపిడి సుబ్రమణ్యం,, ఎంపీడీవో వెంకటేశ్వర్లు,సోషల్ ఆడిట్ ఎస్ఆర్ పి.మురాద్‌ల ఆధ్వర్యంలో మంగళ, బుధవారాలలో ఏప్రిల్ 1,2024 నుంచి మార్చి 31, 2025వరకు చేపట్టిన ఉపాధిహామీ పనుల సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. కుప్పం మండలంలో 1337 పనులను 8.17 కోట్ల వ్యయంతో చేపట్టారు. ఈ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బహిరంగ సభ ఏర్పాటుచేశారు.ఈ సభ రాత్రి బాగా పొద్దు పోయే దాకా కొనసాగింది. మరుసటి రోజు వరకు కొనసాగింది.సామాజిక తనిఖీలో కుప్పం మండల



పరిధిలోని 29 పంచాయతీలకు ఎన్.ఆర్.జి.ఎస్ పథకం కింద చేపట్టిన పనులను ఆడిటింగ్ చేపట్టారు.ఉపాధి హామీలో పనులలో ఎన్ ఆర్ జి ఎస్ లో1 లక్ష పదకొండు వేల రూపాయలును గుర్తించారు. ఉపాధి హామీ కింద పంచాయతీ రాజ్ చేపట్టిన పనుల్లో మరో ఒక లక్ష ఇరువై ఐదు వేల రూపాయలు అవినీతి జరిగినట్లు ఆడిటింగ్ అధికారులు గుర్తించారు.అంతేకాకుండా 27 వేల రూపాయలు సిబ్బందిపై పెనాల్టీ వేసి రికవరీకి సూచనలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ కేంద్రమైన కుప్పంలో ఇలా ఉపాధి హామీలు భారీ అవినీతి చోటు చేసుకోవడం పట్ల జనం పెదవి విరుస్తున్నారు. నిత్యం రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అధికారుల పర్యవేక్షణ, నాయకులు పర్యటనలు ఉన్నప్పటికీ వెరవకుండా ఎన్ఆర్‌జిఎస్ కింది స్థాయి సిబ్బంది ఇలా లక్షలకు లక్షలు అవినీతికి పాల్పడడం పట్ల విమర్శలు ఎదురవుతున్నాయి. ఆడిటింగ్‌లోనే ఇలా బయటపడితే ఇక క్షేత్రస్థాయిలో సందర్శనలలో ఇంకా ఏ మేరకు అవినీతి బయటపడుతుందోనని జనం చర్చించుకుంటున్నారు.

**సీఎం ఇలాఖాలో పక్కదారి పడుతున్న ఉపాధి హామీ పథకం....** సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పంలో ఉపాధి హామీ పథకం పక్కదారి పట్టి కొంతమంది చేతివటం ప్రదర్శించిన వైనం ఆడిటింగ్ లో బయటపడింది. ముఖ్యమంత్రి పదేపదే హెచ్చరికలు జారీ చేస్తూ ఏ విభాగంలోనూ అవినీతి అనే అంశమే ఉండరాదని హెచ్చరికలు చేస్తున్నా...కుప్పం ఉపాధి హామీ సిబ్బంది మాత్రం వాటిని పక్కన పెట్టి తమ ధోరణినే ప్రదర్శిస్తున్నారు.

**రాష్ట్ర అధికారులు, జిల్లా కలెక్టర్ నిత్యం కుప్పం పర్యటన చేపట్టి అన్ని విభాగాలపై రివ్వు నిర్వహిస్తున్నా...**

ఎన్ఆర్‌జిఎస్ సిబ్బందిలో ఎలాంటి చలనం కనపడలేదు. కొంతమంది కిందిస్థాయి సిబ్బంది పనులలో అవినీతికి పాల్పడి మచ్చులు తెస్తున్నారు.నిరుపేదలను ఆదుకునే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా పక్కదావ పట్టడం పట్ల జనం నుంచి ప్రశ్నల వర్షం ఎదురవుతుంది.

**కడ పీడీ పటిష్ట చర్యలు తీసుకోవాలి...**

ప్రతి ఏటా ఉపాధి హామీలో అవినీతి జరిగినట్లు బయటపడుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. సిబ్బంది పట్ల ఉదారంగా వ్యవహరిస్తూ వెళ్ళిపోతున్నారు. దీంతో సిబ్బంది తీరులో మార్పు రావడం లేదు. ప్రతి ఏటా అధికారులు ఆడిటింగ్, క్షేత్రస్థాయి సందర్శనలలో అవినీతి జరిగినట్లు బట్టబయలు చేస్తున్నారు. కుప్పం కడ ప్రాజెక్టు అధికారి అయినా..ఉపాధి హామీపై ప్రత్యేక దృష్టి సారించి అవినీతికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కుప్పం జనం కోరుతున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పంను అన్ని రంగాలలో దేశానికే ఆదర్శం చేయాలని.. అలాంటి తరుణంలో ఇలా ఉపాధి హామీలు అవినీతి బయటపడటం చర్చనీయాంశంగా మారుతుంది. **కడ ప్రాజెక్ట్....** డైరెక్టర్ భవిష్యత్తులో ఇలాంటి అవినీతి పనులు జరగకుండా కట్టదిట్టమైన చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు. అవినీతికి పాల్పడిన సిబ్బందిని శాశ్వతంగా ఉపాధి హామీ శాఖ నుంచి తొలగించి మిగిలిన వారికి హెచ్చరికలు జారీ చేయాల్సిందని జనం కోరుతున్నారు.

## రజితంతో మెరిసిన వెదురు కుప్పం విద్యార్థులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయిలో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రజిత పథకాన్ని సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. అక్టోబరు 4,5,6 తేదీల్లో అనకాపల్లి జిల్లా వెలుగొండ మండలం కృష్ణ దేవి పేట హై స్కూల్లో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిరజిత పథకాన్ని సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న చంద్రిక, పూజ, మౌనిక, కిరణ్మయి, అంజలి, ప్రియదర్శిని, తాస్విని, గౌతమి లు రజిత పథకం సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని ఆయన కొనియాడారు. ఇదే స్ఫూర్తితో జాతీయస్థాయిలో రాణించాలన్నారు. రజిత పథకం సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల్లో మంచి ప్రతిభ వెలికి తీసి ప్రోత్సహించి రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచడానికి కోచింగ్ ఇస్తున్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్ ను పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు.



## పశువుల బాటని ఆక్రమించుకున్నారని ప్రభుత్వ విప్‌కు ఫిర్యాదు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం పంచాయతీ సుద్ద గుంట గ్రామం నుంచి నగిరి తోట వయా నాగుల గుంట మీదుగా బొల్లికొండకు సుద్దగుంట, గాజుల కండ్రిగకు చెందిన రెండు గ్రామాల ప్రజలు పశువులను తోలుకొని వెళ్ళి మేపుకొని వచ్చేవారు అయితే ఇటీవల కాలంలో ఏలుమలైరెడ్డి , కోదండ మొదలియార్ అను రైతులు పశువుల బాటను ఆక్రమించుకొని ఇనుప కమ్మీలతో ముళ్ళకంచెను నిర్మించారు. ఈ పశువులబాట ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి, మండల కార్యాలయాలకు వెళ్లటానికి దగ్గరగా ఉండేది అటువంటి దారిని మూసివేసి ఇరు గ్రామాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌కు ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో ఇరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాలమిత్రలకు మిక్సీలు పంపిణీ

**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని, ఉదయ మాణిక్యంలో ఉన్న శ్రీజ బిఎంసి లో శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పాలమిత్రులకు దీపావళి కానుకగా మిక్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాకరపేట ఏరియా మేనేజర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీజ ఆర్గనైజేషన్ పాలమిత్రుల సంక్షేమం కోసం ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఎర్రావారి పాలెం, ఉదయమానిక్యం పరిసర ప్రాంతాలలోని పాలమిత్రులకు గిఫ్ట్ లను పంపిణీ చేశారు. చిత్రావతి ఫోడర్ ఆర్గనైజేషన్ లో సభ్యత్వం పొందడం ద్వారా పాల సభ్యులకు భవిష్యత్తులో లభించే ప్రయోజనాలను గురించి వివరించారు. అలాగే శ్రీజ పశు వైద్య నిపుణులు డా.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. శ్రీజ పిఐబి అధికారి కేశవ మాట్లాడుతూ జైకా సంస్థ సహకారంతో శ్రీజ సంస్థ గ్రామ, మండల స్థాయిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పాలమిత్రులకు పరిచయం చేశామన్నారు. అనంతరం దీపావళి కానుకగా పాలమిత్రులకు మిక్సీ లు, సోప్ కిట్లు, క్యారీ బ్యాగ్‌లు పంపిణీ చేశారన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు చిరంజీవి, దిలీప్, శివ ప్రసాద్, ల్యాబ్ కెమిస్ట్ చరణ్, వెటర్నరీ అసిస్టెంట్ యాదగిరి, పాలమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంట్రప్రెన్యూర్షిప్‌పై ఉపన్యాసం

**కోట, మేజర్‌న్యూస్ :** మండలంలోని విద్యానగర్ లోని యన్ బీ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంత ఈడి సెల్ విభాగ ఆధ్వర్యంలో ఎంట్రప్రెన్యూర్షిప్ అనే అంశంపైన మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతును విద్యార్థిని, విద్యార్థులకు అతిథి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి. సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్, నువా టిక్ టైటానియం ప్రాసెస్ ఎక్విప్మెంట్ ప్రవేట్ లిమిటెడ్, మెనకురూ పాల్గొని విద్యార్థిని, నిస్వార్థులకు ఎంట్రప్రె న్యూర్ ఎదిగేందుకు కావాల్సిన అంశాలను వివరించి తద్వారా భవిష్యత్తుల విద్యార్థుల యొక్క క్రొత్త ఆలోచనలు వాటిని అనులు పరిచే విధివిధానాలను, విలువైన సూచనలను తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ . వి. విజయ కుమార్ రెడ్డి యన్బీకేర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు భవిష్యత్తులో ఏ పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త బి. సత్యనారాయణ టీబీస్ ఎంతగానో ఉపయోగపడుతామని తెలియజేశారు. ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ సత్యనారాయణ మొక్క స్ఫూర్తితో విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో ఓ పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి తద్వారా కాంతనుండికి ఉపాధి అవకాశాలను కల్పించి దేశంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యను తగ్గించాలని తెలియచేశారు.



## పార్టీ కమిటీలు ఏర్పాటుపై మెరుగ సమీక్ష

**గూడూరు, మేజర్ న్యూస్:** నియోజకవర్గం పరిధిలో పార్టీ కమిటీలు ఏర్పాటుపై సమన్వయకర్త మెరుగ మురళీధర్ సమీక్ష నిర్వహించారు. బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో నాయకులతో సమీక్షించారు. బూత్ లెవల్ సహాయకులు, మండల కమిటీ, గ్రామ కమిటీ మరియు మండల, గ్రామ అనుబంధ కమిటీ గురించి చర్చించారు. అందరూ నాయకులు సమన్వయంతో పని చేస్తేనే 2029లో జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు, కోట, చిట్టమూరు కన్వీనర్ లు సంపత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందవరం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ బాటలో కూటమి ప్రభుత్వం : టిడిపి జిల్లా యాదవ సాధికారత అధ్యక్షులు

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేసి ముందుకు సాగుతూ ఉందని అలాగే స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణ బద్ధులై పాలన కొనసాగిస్తున్నారని జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ అన్నారు. బుధవారం గంగాధర నెల్లూరు మండలం నెల్లెపల్లి పంచాయతీలో సర్పంచ్ గంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ధనిక మధ్యతరగతి కుటుంబాలు పన్నుల బారిన పడి ఇబ్బందికి గురవుతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోసూపర్ జీఎస్టీ తగ్గింపు చేసి వారి కుటుంబాలలో వెలుగులు నింపారని అన్నారు. సూపర్ జీఎస్టీ విజయవంతంగా పూర్తయిందని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి విజయవం తంగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి బిసి నాయకుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన దిశగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వేచ్ఛ నారి సషక్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఉచితంగా అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర రాష్ట్రంగా చేయడమే లక్ష్యంగా కంకణ బద్ధులై పాలన కొనసాగిస్తున్నారని ఆయనను ఆదర్శంగా తీసుకొని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యే యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ నియోజక వర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేయాలని అడుగులు వేస్తున్నారని అన్నారు గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని పరిశ్రమల హద్దుగా త్వరలోనే తీర్చిదిద్ది నిరుద్యోగ యువకులకు ఉద్యోగులను కల్పించనున్నారని అన్నారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఉపసర్పంచ్ వెంకటపతి రెడ్డి, తుకారం రెడ్డి, సెక్రటరీ సోమశేఖర్, విఆర్ఓ సుబ్రమణ్యం, సర్వేయర్ తులసి, వెల్ఫేర్ అసిస్టెంట్ మాధవి ఇంజినీరింగ్ అసిస్టెంట్ యువరాజ్ డిజిటల్ అసిస్టెంట్ కిషోర్ హార్టికల్చర్ ఢిల్లీ మహిళా పోలీస్ అధికారిని మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## రైతు బజార్ ప్రారంభం



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజక వర్గం తిరుపతి రూరల్ తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ రైతు బజార్‌ను బుధ వారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ఈ రైతు బజార్ వ్యయం 50 లక్షలు రూపాయలతో రైతులకు సంబంధించి 54 స్టాల్స్, నాలుగు రూములు, అదేవిధంగా వాటర్ ప్లాంట్ రైతులకు మెరుగైన సౌకర్యాలతో రైతు బజార్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెప్పిన విధంగానే రైతులకు మెరుగైన సౌకర్యాలతో రైతు బజారును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రైతు బజార్లో సరసమైన ధరలకు నాణ్యత గల కూరగాయలు అందుబాటులో ఉంటాయన్నారు. తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మౌనిక మునిశేఖర్ మాట్లాడుతూ తమ మీద బాధ్యతతో తనకు పదవి ఇచ్చినందుకు ముందుగా చంద్రగిరి ఎమ్మెల్యే నానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. తిరుచానూరు వ్యవసాయం మార్కెట్ యార్డ్ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అలాగే స్థానిక ప్రజలు రైతు బజార్ లో ఉపయోగపడే స్వచ్ఛమైన , నాణ్యమైన కూరగాయలను కొనుగోలు చేయవచ్చును అన్నారు. రామచంద్రపురం, తిరుపతి రూరల్ మండలం రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, మధు నాయుడు, సి ఆర్ రాజన్, బడి సుధా యాదవ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు ముని కృష్ణారెడ్డి, సభ్యులు పుష్ప, బేబీ సరోజ, లలితమ్మ, సిద్ధారెడ్డి, శ్రీహరి, జమున, ఆశ, ముంతాజ్ బేగం, విజయ్ కుమార్, రాదేష్ విజయ్ కుమార్ నాయక్, ప్రసన్న, సాంబశివయ్య, శేఖర్, మార్కెటింగ్ డిపార్ట్మెంట్ డి ఈ జి ఎస్ వినోద్, ఏడి సురేంద్రబాబు, సెక్రటరీ జానకిరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఇంటి పన్నుల వసూలు ప్రారంభించి ఇలాంటి పెండింగ్ లేకుండా ఆర్థిక సంవత్సరంలో 100శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీటి ట్యాంకులను తప్పని సరిగా క్లీనింగ్ ,క్లోరినేషన్ చేయాలని,గ్రామాలలో విరివిగా పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం అన్ని గ్రామాలలో క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది క్రమం తప్పకుండా పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. పెండింగ్ లేకుండా ఇంటి పన్ను లు వసూలు అయ్యే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలను పంచాయతీ కార్యదర్శులకు వివరించారు.

## 11వ తేదీ ఉచిత వైద్య శిబిరం

**- డిఆర్డిఏ పిడి శ్రీదేవి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఈ నెల 11వ తేదీన పి.వి.కె.ఎన్ కళాశాల నందు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని డిఆర్డిఏ పిడి శ్రీ దేవి తెలిపారు..బుధవారం జిల్లా కేంద్రంలోని డిఆర్డిఏ సమావేశ మందిరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన చిత్తూరు పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్, చిత్తూరు పార్లమెంటు సభ్యుల వారి ఆధ్వర్యంలో పి.వి.కె.ఎన్ కళాశాల నందు జరుపబోవు "ఉచిత వైద్య శిబిరం" నకు సంబందించి బుధవారం డి.ఆర్.డి.ఎ సమావేశ మందిరము నందు నోడల్ అధికారిగా నియమింపబడిన పథక సంచాలకులు, డి. ఆర్. డి.ఎ వారి అధ్వర్యంలో సంబంధిత అధికారులతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడమైనదని, అదే విధంగా సంబంధిత అధికారుల బృందం పి.వి.కె.ఎన్ కళాశాల సముదాయాన్ని సందర్శించి ఉచిత వైద్య శిబిరంనకు సంబంధించిన గదులు ఏర్పాటు కావలసిన సదుపాయములపై కూడా నిర్ణయము తీసుకోవడమైనదని తెలిపారు.

## సిజెఐపై దాడికి యత్నించిన న్యాయవాదిని శిక్షించాలి



**గూడూరు మేజర్‌న్యూస్:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి యత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై చర్యలు తీసుకోవాలని భారత రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం గూడూరు టవర్ క్లాక్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక సభ్యులు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని అత్యున్నత న్యాయస్థానంలో సిజెఐ బిఆర్ గవాయ్ పై దాడికి యత్నించడాన్ని భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక సమన్వయకర్త షేక్ జమాలుల్లా, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశి కుమార్, సిపిఎం నాయకులు జోగి శివ కుమార్, ఎంబేటి చంద్రయ్య, జిలానీ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఇంగిలాల భాస్కర్, పట్టణ కార్యదర్శి ఎండి. గౌస్ బాషా, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీస్ యునైటెడ్ ఫోరమ్ జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, మాల మహానాడు జిల్లా నాయకులు పల్లి కోటేశ్వరరావు రావ్, బీఎస్పీ, ఎంఆర్పీఎస్ నాయకులు మంద రవి, ఈశ్వరయ్య, కాంగ్రెస్, బీఎస్పీ, నాయకులు, మైనారిటీ నాయకులు, దూదేకుల సంఘం నాయకులు పర్వతాల శ్రీనివాసులు గౌడ్, షేక్ ఇబ్రహీం, గుంటమడుగు వెంకటరాజు, ఎల్వీ, సుబ్బయ్య, వేమయ్య, షంషుద్దీన్ భాయ్, వేము, అశోక్, జలీల్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు ప్రభుత్వ సాయం అందడం లేదు

– టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలోని తోతాపురి మామిడి రైతులకు కిలోకు నాలుగు రూపాయల ప్రభుత్వ సాయం అందలేదని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించి తెలియజేయడం జరిగిందని ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ కలసి వినతి పత్రానికి సమర్పించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మామిడి రైతులకు అందేలా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై టిడిపి నాయకులు ప్రత్యేక ప్రచార కార్యక్రమం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నాలుగవ వార్డు పరిధిలో బుధవారం తెదేపా నాయకులు "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ దిశానిర్దేశం మేరకు.. తెదేపా నాయకులు 4వ వార్డు పరిధిలో కాళేమ్మ గుడి వీధి, గాంధ్ల వీధి, శివాలయం వీధి, పాత పుత్తూరు రోడ్డులో గృహాలు, దుకాణాల వద్ద కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని కూటమి ప్రభుత్వం జీఎస్టీ శ్లాబుల్లో సవరణ తేవడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేసిందన్నారు. స్వదేశీ వస్తువుల వినియోగం పెంచేలా భారీగా పన్నులు తగ్గించిందన్నారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా ప్రజలకు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చయ్యప్ప, తెలుగు యువత, నియోజకవర్గం అధ్యక్షురాలు లీలావతి, నగర అధ్యక్షురాలు నళిని వరలక్ష్మి, సబిత, క్లస్టర్ ఇంచార్జ్ భువనేశ్వరి, నాయకులు నాగలక్ష్మి, గోపాలకృష్ణ, కోలా కిరణ్, సబిత, ప్రతిభ, గోకుల్ తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి కోపరేటివ్ సొసైటీ పేరుతో అక్రమార్జనలు

-సనాతన ధర్మ పరిరక్షణ సమితి నేత కిరణ్ కుమార్



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** టిటిడిలో సొసైటీ పేరు మీద కొంతమంది ఉద్యోగులు అక్రమంగా షాపులు ప్రారంభించి ఆ వచ్చిన ఆదాయాన్ని తమ ఖాతాలోకి వేసుకుంటున్నారని,లెక్కల ప్రకారం టిటిడికి వెళ్లడం లేదని,దీనిపై టిటిడి విజిలెన్స్ అధికారులు, యాజమాన్యం స్పందించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సనాతన ధర్మ పరిరక్షణ సమితి నేత చీనేపల్లి కిరణ్ కుమార్ అధికారులను కోరారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.టిడిపి పరిపాల భవనం వద్ద అలాగే ఎస్వీ యూనివర్సిటీ వద్ద సొసైటీ పేరుతో టపాకాయల దుకాణాలు తెరచి,తద్వారా కొంతమంది ఉద్యోగులు ఈ అక్రమార్జనకు పాల్పడుతున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని ఆయన అధికారులకు తెలియజేశారు. దీని ద్వారా వచ్చే డబ్బు టిటిడి సొసైటీకే దక్కాలని,అలాగే జీఎస్టీ పరిశీలన చేయాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సనాతన ధర్మ పరిరక్షణ నాయకులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ పై అవగాహన



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్ జీఎస్టీ 2.0 లో ఎలాంటి వస్తువులు ధరలు తగ్గాయి అన్న అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేల్స్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో అహమ్మద్, ప్రిన్సిపాల్ జయప్రకాష్ , జీఎస్టీవో నోడల్ ఆఫీసర్ కృష్ణమూర్తి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పీజీ విద్యార్థులకు శ్యామ్ సుందర్ చేయూత



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో ఫిలాసఫీ విభాగంలో అడ్మిషన్లు పొందిన పేద విద్యార్థులు శ్రీలక్ష్మీ, పెంచలకొండయ్యకు ఫీజుల కోసం మదనపల్లికి చెందిన జెన్ అకాడమి ఎన్నారై శ్యామ్ సుందర్ రూ.22 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు ఫిలాసఫీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.చంద్రయ్య, కంప్యూటర్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ అంజన్ బాబు సమక్షంలో విద్యార్థులు బుధవారం చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహ ఆచార్యులు జయరామయ్య, జెన్ అకాడమి కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తే..నాలుక కోస్తాం

-మాజీ మంత్రి పేర్ని నానికి కిరణ్ రాయల్ హెచ్చరిక



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సంబంధం లేని విషయాలను తమ జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఆపాదించి విమర్శిస్తే. బందరు నడిరోడ్డులో నిలబెట్టి బట్టలూడదీసి నాలుక తెగ్గోస్తామని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ మాజీ మంత్రి పేర్ని నానిని హెచ్చరించారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లిలో కల్తీ మద్యం తయారీ విషయంలో పవన్ నోరు మెదపడం లేదని పేర్ని నాని ఆవాకులు చవాకులు పేలుతున్నారు. జరిగిన విషయంపై సమాధానం చెప్పడానికి జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధులు,ముఖ్య నేతలు తాము ఉన్నామని,ఆయన దాకా అవసరం లేదన్నారు.జరిగిన కల్తీ మద్యం తయారీ విషయంలో టిడిపికి చెందిన ఇద్దరిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.సిబిఐ బదిలీ చేయడం జరిగిందన్నారు.మీ ఐదేళ్ల పాలనలో మద్యం కుంభకోణంలో జగన్మోహన్ రెడ్డి ఎక్కడైనా ఒకరి పైన అయినా చర్యలు తీసుకున్నారా అని నానిని ప్రశ్నించారు.ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి నానికి కానీ,జగన్మోహన్ రెడ్డి కానీ లేదన్నారు. సుగాలి ప్రీతి హత్య విషయంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఈ కేసు విచారణ కనీసం కానిస్టేబుల్ కు కూడా ఇవ్వలేదన్నారు.అదే తమ కూటమి పాలనలో విచారణ చేయడానికి ఈ కేసును సిబిఐ కి అప్పగించడం వాళ్లకు కనపడలేదా అని సూటిగా ప్రశ్నించారు. వైసీపీకి చెందిన ఎవరైనా సరే వాస్తవాలను దాచి పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. సమావేశంలో జనసైనికులు హేమ కుమార్,తాతయ్యగుంట గంగమ్మ గుడి ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ రుద్ర కిషోర్,మనోజ్,సాయి దేవ్,ఆది,సాయి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యానికి బాటలు వేసిందే వైసీపీ ప్రభుత్వం

– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి డైరెక్టర్ యం.సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 నుంచి 2024 దాకా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో మద్యం ఏరులై పారించి. దాదాపు ఈ రాష్ట్రంలో 40 వేలు మద్యం బెల్టు షాపులకు అనుమతి ఇచ్చి విచ్చలవిడిగా కల్తీ మద్యాన్ని అమ్మి ఆరోజు ప్రజల ప్రాణాలు బలి తీసుకుంది అమాయకమైన ఎంతోమంది ప్రజలు అమ్మిన కల్తీ మద్యాన్ని తాగి అనాధన కుటుంబాలు ఎన్నో ఉన్నాయి అలాంటి పార్టీ మీ వైసీపీ పార్టీ, అదే మా తెలుగుదేశం పార్టీలో తప్పు ఎవరు చేసినా వెంటనే తగిన శిక్ష వేస్తారని మొన్నటి తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జై చంద్ర రెడ్డిని నకిలీ మద్యం అన్నాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి వచ్చిన వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది. క్రమశిక్షణకు మారుపేరు విధేయత కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాది. వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రథమ ముద్దాయిగా అవినాష్ రెడ్డి ఉన్నాడని తెలిసిన ఆరోజు నిండు శాసనసభలో జగన్మోహన్ రెడ్డి అవినాష్ రెడ్డి నా తమ్ముడు నా ఎడం కన్ను అని ఒక అత్యా నేరం మోపబడిన అవినాష్ రెడ్డిని పొగడ లేదా మరి మీరు గొప్ప మేం గొప్ప ఎప్పుడు కూడా తెలుగుదేశం పార్టీ వినయ విధేయత కలిగి ఉంటుంది. తప్పులు చేసిన వారిని మందలించి తెలుగుదేశం పార్టీ నుంచి తొలగించి తగిన బుద్ధి చెబుతారు అలాంటి పార్టీ మా తెలుగుదేశం పార్టీ, వైసీపీ పార్టీ లాగా తప్పులు చేసే వారిని భుజాల మీదకి ఎక్కించుకొని వేడుకగా తిరగలేదు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండల డైరెక్టర్ సుబ్బయ్య మాట్లాడటం లేదని తెలిపారు.

# శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి సమాగ్రి విరాళం

- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అభినందన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, మిత్రులు మాక్స్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బివివి ఎస్ ఎన్ రాజు 1,000,000 రూపాయలు విలువ చేసిన సామాగ్రి పంపిణీ చేశారు. సిఎస్ ఆర్ ఫండ్స్‌తో అధునాతన వైద్య పరికరాలను సమకూర్చడం శుభ పరిణామని వారికి శ్రీకాళహస్తి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోయకొండలో పర్యాటక స్థలాన్ని పరిశీలించిన డిటిసి



**చౌడపల్లి రూరల్ మేజర్ న్యూస్:** శక్తి క్షేత్రం బోయ కొండ సమీపంలో ఇప్పటికే కేటాయించిన పర్యాటక స్థలాన్ని జిల్లా టూరిజం శాఖ డిటిసి ఓ నరేంద్ర కుమార్ బుధవారం పరిశీలించారు. బోయకొండకు సమీపంలోని గుట్ట కింద ఇప్పటికే 20 ఎకరాల స్థలాన్ని పర్యాటక శాఖకు అప్పగించారు. ఆ స్థలంలో ఏ ఏ పనులు చేపట్టాలి పర్యాటకులను ఆకర్షించే విధంగా చేపట్టాల్సిన పనులపై ఆయన వచ్చి పరిశీలించారు. శక్తి స్వరూపిని బోయకొండ గంగమ్మ ఆలయానికి తరలివచ్చే యాత్రికులకు ఆహ్లాదాన్ని అందించే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, బోయకొండ సుబ్బు, సోము, రెడ్డి, అర్జున్ రాయల్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు యూనివర్సిటీ ను రద్దు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని మోహన్ బాబు వర్సిటీలో జరుగుతున్న అక్రమాలను ఉన్నత విద్యా మండలి, ఫీజు రెగ్యులేషన్ కమిటీ విచారణ చేసి అక్రమాలను బయటపెట్టిన రిపోర్ట్ ను ప్రభుత్వం అమలు చేసి తక్షణం వర్సిటీని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంఆర్ పల్లి కూడలిలో విద్యార్థులతో కలసి ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి మోహన్ బాబు విద్యా సంస్థల లో ఫీజుల అక్రమాలపై తల్లితండ్రులు, విద్యార్థి సంఘాలు పిర్యాదు చేస్తున్న వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం చేతనే అక్రమాలకు అడ్డు అదుపు లేకుండ కోట్ల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. ఉన్నత విద్యా మండలి, ఫీజు రెగ్యులేషన్ కమిటీ మోహన్ బాబు యూనివర్సిటీ లో ఫీజుల అక్రమాలపై నిగ్గు తేల్చిన సమగ్ర రిపోర్ట్ ను భారత విద్యార్థి ఫెడరేషన్, అన్ని విద్యార్థి సంఘాలు, తల్లితండ్రులు స్వాగతిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల పక్షం వహించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ, ఎంబీయును రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీ లో అక్రమాలు బయటకి రాకుండా బౌన్సర్ ను అడ్డు పెట్టుకొని విద్యార్థులను ఇబ్బంది పెడుతుంది అని, విద్యార్థికి ఇష్టం లేకుంటే బలవంతంగా హాస్టల్ ఫీజులు కట్టల్సిందే అంటూ లక్షల రూపాయలు ను ఒక్కో విద్యార్థి నుంచి ముక్కు పిండి వసూలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలతో వసూలు చేసిన రుసుమును వెంటనే విద్యార్థులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్బర్, నగర కార్యదర్శి తేజ, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా స్థాయి క్రమశిక్షణా కమిటీ నిర్వహణ

**ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులందు వైద్యసేవలో పారదర్శకత, సమయానుకూల సేవలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లాస్థాయి క్రమశిక్షణ కమిటీ నిర్వహించి, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులందు వైద్యసేవలో పారదర్శకత, సమయానుకూల సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా సమన్వయ అధికారి డా. రాజశేఖర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి క్రమశిక్షణ కమిటీని నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ఐవిఆర్ఎస్ కాల్స్, మెడికల్ ఆడిట్లు, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ వ్యవస్థల సమయానికి, సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అదే విధంగా, ఆసుపత్రులకు వచ్చే రోగులు, బంధువులకు సూపర్ జీఎస్టీ ,సూపర్ సేవింగ్స్ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. 'రోగికి చికిత్స మాత్రమే కాకుండా, వైద్య పరికరాలు, మందులు తదితర వైద్యపరికరాలపై అతనికి లభించే ప్రభుత్వప్రయోజనాలపై కూడా అవగాహన కల్పించడం ఆసుపత్రుల బాధ్యత అన్నారు. జిల్లాలోనిస్విమ్స్, ఎస్వీ ఆర్ఆర్జి జీహెచ్, టాటా క్యాన్సర్ హాస్పిటల్, పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి ఎస్వీ అరవింద్ హాస్పిటల్ వంటి సంస్థలు అత్యుత్తమ సేవలు అందిస్తున్నాయని అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా సమన్వయ అధికారి డా.రాజశేఖర్ రెడ్డి జిల్లా మేనేజర్ శివకుమార్,టీం లీడర్లు,సంకల్ప హాస్పిటల్ ఎండి డా.అనంత నాగ్ సాయి సుధా హాస్పిటల్ ఎం.డి. డా. సుకుమార్, ఎం.ఎస్. హాస్పిటల్ ఎం.డి.డా.శ్రీధర్ రమాదేవి హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. కిషోర్ ఎస్వీ ఆర్ఆర్జీ జీహెచ్ నుండి డా.గోపిప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్లు, సూపరింటెండెంట్లు ఇతర ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.



# భక్తులకు అందుబాటులో టీటీడీ-2026 డైరీలు, క్యాలెండర్లు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2026 సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆఫ్‌లైన్‌లో ఎంపిక చేసిన ప్రాంతాలలోనూ, టిటిడి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో భక్తులకు విక్రయిస్తోంది. 2026 సంవత్సరానికి సంబంధించి 12-పేజీలు, 6 పేజీలు, టేబుల్-టాప్ -క్యాలెండర్‌లు, డీలక్స్ డైరీలు, చిన్న డైరీలను, శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి పెద్దసైజు, శ్రీవారి, శ్రీపద్మావతి అమ్మవారు ఇరువురు ఉన్న కేలండర్లను టిటిడి అందుబాటులో ఉంచింది. ముఖ్యంగా తిరుమల, తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం ఎదురుగా సేల్స్ సెంటర్, గోవిందరాజ స్వామి వారి ఆలయం సమీపంలోని ధ్యానమందిరం, శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాల్లోనూ, తిరుచానూరులో ఉన్న టిటిడి పబ్లికేషన్ స్టాల్స్‌లలో అందుబాటులో ఉన్నాయి. అంతేకాక విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్‌లోని ఎస్వీ ఆలయం, జూబ్లీహిల్స్‌లోని ఎస్వీ ఆలయం, బెంగళూరు, న్యూఢిల్లీ, ముంబై, వేలూరులతో పాటు రాజమండ్రి, కర్నూలు, కాకినాడ, నెల్లూరులోని కళ్యాణమండపాల్లో 2026 సంవత్సరం క్యాలెండర్‌లు, డైరీలను భక్తులకు అందుబాటులో ఉంచింది. టిటిడి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా వారి ఇంటి వద్దే టిటిడి డైరీలు, క్యాలండర్లను పొందే సౌలభ్యం గతంలో లాగానే ఉంది.టిటిడి క్యాలెండర్‌లు, డైరీలను టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందవచ్చు.



# ఘనంగా వన్యప్రాణి వారోత్సవాలు

**విద్యార్థులలో పర్యావరణ చైతన్యానికి ప్రాధాన్యం**

**ప్రకృతే మన ప్రాణం - చెట్లు మన జీవనాధారం**

**రేంజ్ ఆఫీసర్ జయశంకర్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని గరిగచినేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో వివిధ సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, ప్రసంగ పోటీలు నిర్వహించగా, వన్యప్రాణి సంరక్షణ ప్రాధాన్యంపై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్తమంగా ప్రదర్శన చేసిన విద్యార్థులను గుర్తించి బహుమతులు ప్రదానం చేశారు.




పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు చెట్లునాటడం, మొక్కలు పంపిణీ చేశారు. అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ వన్యప్రాణులు మన జీవవైవిధ్యానికి అంతర్భాగమని, వాటిని సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యతన్నారు. చెట్లు, వన్యప్రాణులు పరస్పర ఆధారితమైన వని, పర్యావరణ సమతుల్యత కోసం అటవీ సంపదను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. రేంజ్ ఆఫీసర్ జయశంకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్న వయసులోనే ప్రకృతి పట్ల మమకారం పెంచుకోవాలి. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలి. అలా చేస్తేనే పచ్చదనంతో నిండిన ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాలను నిర్మించగలమన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది మున్నా, మధునాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# 11లోపు అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీఈ సెట్, పిజిఎల్ సెట్ 2025 లా కోర్సులలో ప్రవేశాలకు వికలాంగులు కేటగిరిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 11 లోపు గుంటూరు ఆచార్య ఎన్జీరంగా లోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్‌లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ సీతాకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ https:// cets.apsche.ap.gov.in ను సందర్శించాలని సూచించారు.


జనం కోసమే

నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎస్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# తిరుపతిలో ప్రారంభమైన జాతీయస్థాయి సహకార వర్క్‌షాప్

(మొదటి పేజీ తరువాయి)

అదనపు కార్యదర్శులు పంకజ్ కుమార్ బన్సాల్, రవీంద్ర కుమార్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులు ఆనంద్ కుమార్ ఝా, రమణ్‌కుమార్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం వారికి పుష్పగుచ్చాలను అందించి శ్రీవారి ప్రతిమలను కానుకగా సమర్పించారు. సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వారు పరిశీలించారు. భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వశాఖ కార్యదర్శి డా. ఆశీష్ కుమార్ భూటాని, ఐఏఎస్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహిస్తున్న శ్రేణిలో నేడు ఐదవవర్క్‌షాప్‌ను తిరుపతి పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలను క్రమం తప్పకుండా, నిరంతరం నిర్వహిస్తున్నామని, ఇది మన అందరి విజయానికి నిదర్శనమన్నారు. ఈ పవిత్ర నగరమైన తిరుపతికి మీ అందరినీ సాదరంగా స్వాగతిస్తున్నానన్నారు. ఈ నగరాన్ని ఎన్నుకోవడంలో ఎంతో ఆలోచన, ప్రణాళిక ఉందని మీలో కొంతమంది ఇక్కడి చారిత్రక ప్రదేశాలు ఆలయాలను సందర్శించాలని నేను ఆశిస్తున్నానన్నారు. గత సదస్సుల్లో చెప్పినట్లుగా, ఈ సమావేశాలను ఒక కొత్త దిశలో తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈసారి తాము నిర్వహిస్తున్న కార్యక్రమంలో మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన కార్యాచరణలను చర్చించనున్నామన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న రాష్ట్రాలు తమ ప్రెజెంటేషన్‌లు ఇవ్వనున్నాయని, మరికొన్ని సంస్థలు ఆన్లైన్ ద్వారా పాల్గొనబోతున్నాయన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవానికి సంబంధించిన ఈ సంవత్సరం ముగింపు దశలో ఉన్నామని, పురస్కరించుకుని ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్రాల సహకారంతో ఇవి విజయవంతంగా నిర్వహించబడ్డాయని, ఏ రాష్ట్రంలో ఏమి జరిగింది, ఇంకా ఏమి చేయాల్సి ఉంది అన్న దానిపై సమీక్ష ఉంటుందన్నారు. రాష్ట్ర సహకార కమిషనర్ సహకార సంఘాల రిజిస్ట్రార్ ఏ.బాబు మాట్లాడుతూ 2021లో భారత ప్రభుత్వం సహకార మంత్రిత్వశాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా సహకార రంగం విస్తరించిందన్నారు. ఇది సహకార ఉద్యమాన్ని బలపరిచే పరిపాలనా, చట్టపర, విధానపరమైన ప్రత్యేక వ్యవస్థను అందించిందని, సహకార్ సే సమృద్ధి, సహకారాల ద్వారా అభ్యున్నతి అనే దృష్టితో భారత ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. గ్రామీణ స్థాయి సంఘాల నుండి అగ్రశ్రేణి సంస్థల వరకు ప్రతి సహకారం ఒకే గొడుగు క్రిందకు వచ్చి, అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా ప్రకటించిన జాతీయ సహకార విధాన స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందన్నారు. సహకార సంస్థలు రైతుల మధ్య బంధాన్ని మరింత బలపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల సహకార సంఘాల కార్యదర్శులు, రిజిస్ట్రార్లు, సహకార మంత్రిత్వ శాఖ, నాబార్డ్, ఎన్‌సీడీసీ, ఇతర అగ్రశ్రేణి సంస్థల ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, అడిషనల్ రిజిస్ట్రార్లు ఎన్.వి.ఆర్. ఆనందబాబు, గౌరీశంకర్, జాయింట్ రిజిస్ట్రార్‌లు శ్రీలక్ష్మి, చిత్తూరు, తిరుపతి డిసిఓలు లక్ష్మీ, నాగవర్ధన, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.నాయుడుపేట

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎస్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## దేవస్థానం బోర్డు సభ్యుడు రాఘవయ్యకు ఆలయ మాజీ చైర్మన్ సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడిగా దండి రాఘవయ్య నియమించడం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి వారికి సేవ చేయడం పూర్వజన్మ సుకృతం. అదేవిధంగా దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడిగా దండి రాఘవయ్యకి రావడం నాకు సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్, ఆవులపాటి శ్రీనివాసులు, చాంద్ భాషా, అశోక్ కుమార్, తేజు, అంజూరు వెంకటేష్ రాయల్, నాగేంద్ర, రాజా, జఫ్రూల, అబ్దుల్లా, సెల్వ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం అస్తవ్యస్తం



**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా యువత జనరల్ సెక్రటరీ చందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ వైసిపి పాలనలో విద్యారంగాన్ని అస్తవ్యస్తం చేశారు. వైసిపి పాలన సుమారు రూ4000 కోట్ల ఫీజు రియంబర్స్ రూపాయలు బకాయిలు ఉన్నట్లు తెలిపారు. కోవేట్ సమయంలో 634 కోట్లు ఆర్ జి ఎఫ్ కింద 3000 కోట్ల రూపాయలు దోపిడీ జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ 1500 కోట్లు విడుదల చేశారు. బకాయిలు ఉన్న మిగతా నిధులను మరో మూడు నెలల్లో విడుదల చేస్తామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో చంద్రబాబు నాయుడు శ్రద్ధ వహిస్తారని, ప్రతి ఒక విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని, మంచి భవిష్యత్తు ఉంటుందని చందు తెలిపారు. రాష్ట్రాన్ని విద్యలో ప్రథమ స్థానంలో నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి ఫలిస్తుందని చందు మీడియా సమావేశంలో తెలిపారు.

## దేవళం పేటలో శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవళంపేటలో అక్టోబర్ 2న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన సంఘటనలో నిందితుడికి సహకరించిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు బుధవారం రాత్రిభారీ స్థాయిలో తరలివచ్చి శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన బొమ్మేపల్లి సర్పంచ్ గోవిందయ్యను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన విషయం విధితమే. కాగా గోవిందయ్య కు సహకరించిన వ్యక్తులను సైతం గుర్తించి వారికి శిక్షపడేలా చర్యలు చేపట్టాలని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ సూచనల మేరకుర్యాలీని నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత కు జరిగిన అవమానాన్ని జీర్ణించుకోలేకున్నామని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన సంఘటనలో మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి పాత్ర ఉందన్నారు. దీని వెనుక ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తే లేదన్నారు.. కార్యక్రమంలో వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, వెదురుకుప్పం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, శ్రీరంగరాజపురం టిడిపి మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, పెనుమూరు మండల పార్టీ అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, జీడి నెల్లూరు మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాసు, కార్వేటి నగరం మండల పార్టీ అధ్యక్షుడు చంగల్రాయ్ యాదవ్, చవట గుంట సింగిల్ విండో అధ్యక్షుడు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, జీడి నెల్లూరు బిజెపి ఇన్చార్జ్ రాజేంద్రన్,రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి, పచ్చికాపలం క్లస్టర్ ఇంచార్జ్ కోనేరు చంగల్రాయిరెడ్డిసొసైటీ డైరెక్టర్ మనోహర్ నాయుడు, టిడిపి నాయకులు రాజశేఖర్ వర్మ, వెంకటరమణారెడ్డి, దేవరాజు నాయుడు, వెంకటాద్రి నాయుడు, ఎస్ఆర్ పురం సొసైటీ చైర్మన్ నిరంజన్ రెడ్డి, నడిపి నాయుడు, నాగరాజు రెడ్డి, బాబు నాయుడురాణి, దిలీప్ ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆలోచన సామర్థ్యం ఆరోగ్యానికి మూల స్తంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శారీరిక భావోద్వేగం సామాజిక ఆలోచన సామర్థ్యం మానసిక ఆరోగ్యానికి నాలుగు మూల స్తంభాలని మహిళా వర్సిటీ విసి ఉమ పేర్కొన్నారు. సోషల్ వర్క్, సైకాలజీ విభాగం, మహిళా అధ్యయన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పీఎం ఉషా ఆర్థిక సహకారంతో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమన్నారు. విద్యార్థుల ప్రతికూల అనుభవాలకు, ఒత్తిడి బాధాకరమైన జీవిత సంఘటనలు, మానసిక సంబంధాలవిచ్ఛిన్నం, ఆర్థిక లేదా కుటుంబ సమస్యలు మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయన్నారు. దానివల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, ఈ పరిస్థితులను అధిగమించడానికి విద్యార్థు లందరూ క్లబ్స్‌గా ఏర్పడి మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం మహిళా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రజని మాట్లాడుతూ మానసిక, శారీరిక ఆరోగ్యం బాగుండాలి అంటే సమతుల్య, పౌష్టిక ఆహారం కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర వహిస్తుందని సూచించారు. తర్వాత నింహాన్స్ ప్రొఫెసర్ శేఖర్ మాట్లాడుతూ విపత్తుల నిర్వహణ – మానసిక ప్రతిస్పందన అన్న అంశం పైన ప్రత్యేకంగా దృష్టి సారించారు. మానసిక భావోద్వేగం ప్రతి చర్యలు, తీవ్ర భయాందోళన, దుఃఖము, అపరాధ భావన వంటి మానసిక సమస్యలను గురించి చర్చిస్తూ విపత్తుల సమయంలో మానసికంగా దృఢంగా ఉంటూ వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియజేశారు. అలాగే రిసోర్స్ పర్సన్ ఎం. సంజయ్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాలా అవసరమని, దానికోసం యోగా, ధ్యానం, నడక వంటివి చేయాలని ఆయన తెలియజేశారు. ఆచార్య.కె.అనురాధ ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్, సైకాలజీ విభాగం మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్స్, సైన్సెస్ సోషల్ సైన్సెస్ హ్యూమానిటీస్ అండ్ మేనేజ్మెంట్, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయకొండ ఆలయ చైర్మన్ పదవి జనసేనకి ఇవ్వాలి



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని జనసేన నాయకులు సిరివేలు గంగాధర్ (చిన్నా రాయల్) కు ఇవ్వాలని పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసి విన్నవించారు. పుంగనూరు సింగల్ విండో చైర్మన్ పగడాల రమణ, పుంగనూరు జనసేన ఇన్చార్జ్ సిరివేలు గంగాధర్ (చిన్నా రాయల్), పుంగనూరు జనసేన నాయకులు కోలా సోమశేఖర్ లు మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ జనసేనకు ఇచ్చేందుకు ప్రతిపాదనలు పంపామని తెలియజేసినట్లు వారు తెలిపారు. అలాగే పుంగనూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని నామినేటెడ్ పదవుల్లోనూ జనసేన నాయకులకు సముచిత స్థానం కల్పించనున్నట్లు ఆయన తెలిపినట్లు వారు తెలిపారు. త్వరలో తాను పుంగనూరు నియోజకవర్గంలో పర్యటించి జనసేన నాయకులు జనసైనికులు, వీరమహిళలు సమస్యలు తెలుసుకుని తీసుకోవాల్సిన అంశాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపినట్లు జనసేన నాయకులు తెలిపారు. అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారిని కూడా పుంగనూరు జనసేన నాయకులు కలిసారు. ఈ సందర్భంగా వారు పుంగనూరు నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. పార్టీలో కష్టపడిన ప్రతి వ్యక్తికి తగిన గుర్తింపు ఉంటుందని పదవులు ఆశించకుండా కష్టపడుకుంటూ వెళ్తే పదవులు మనల్ని వెతుక్కుంటూ వస్తాయని డాక్టర్ హరిప్రసాద్ తెలిపినట్లు జనసేన నాయకులు తెలిపారు. అలాగే బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని జనసేన పుంగనూరు ఇంచార్జ్ గంగాధర్ (చిన్న రాయల్) కు ఇవ్వాలని తాను కూడా అధిష్టానానికి లేక పంపినట్లు ఆయన తెలిపినట్లు జనసేన నాయకులు తెలిపారు.

## చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రిక ఆవిష్కరణ

**- జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్ బాబు**

**పలమనేరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రికను జిల్లా జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు స్థానిక సాయి మే దపాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ... గత 35 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాలలో పాఠశాల విద్యార్థులకు చెకుముకి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచికి ప్రధాన వేదికలు అని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షలు అక్టోబర్ 18న మండల స్థాయి నవంబర్ 1న జిల్లాస్థాయి నవంబర్ 23న రాష్ట్రస్థాయి డిసెంబర్12,13,14న జరుగుతాయని జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షలమంది పాల్గొనే ఈ చెకముఖి సంబరాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అందరూ తప్పక పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో జిల్లా కోశాధికారి గిరిధర మూర్తి, విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బాబు, సేవా రత్న శ్రీపురం సీతారామయ్య, సన్ రాజ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేసుకోవాలి: ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం,మేజర్ న్యూస్: ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేసుకోవాలని,ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త పరీక్షలు చేసుకోవాలని ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఉచిత రక్త పరీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆసుపత్రిలో 47 రకాల రక్త పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ రక్త పరీక్షలు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఇంచార్జ్ అప్పు (ముఖేష్), సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడిరైతుల ఆక్రందన సభ జయప్రదం చేయండి

**పలమనేరు మేజర్ న్యూస్** అక్టోబర్ 15 బంగారు పాళ్యం మార్కెట్ యార్డులో జరిగే మామిడి రైతుల ఆక్రందన సభ జయప్రదం చేయాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మామిడి రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ టీ. జనార్దన్,సి.మునీశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ.... ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 50వేల మంది మామిడి రైతులు గత నాలుగు నెలలుగా మామిడి సరఫరా చేసిన బిల్లుల కోసం పడిగాపులు పడుతున్నా చలనం లేకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా( 804) రూ :12 రూపాయలు చొప్పున డబ్బులు చెల్లిస్తామని చెప్పినా రాష్ట్ర, కేంద్ర నిధులు విడుదలైన చెల్లింపు విషయంలో జాప్యం ఎందుకని వారు ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా గుజ్జు ఫ్యాక్టరీ యజమానులు,ర్యాంపు నిర్వాహకులు ప్రభుత్వ నిర్ణయాన్ని బేఖాతరు చేయడం అంటే రైతుల పట్ల ఎంత నిర్లక్ష్యమో భోద పడుతోందని వారికి గుణపాఠం చెప్పేందుకే సభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని వారు కోరారు. మామిడి రైతులకు ఇప్పటివరకు చెల్లించాల్సినరూ: 500 కోట్లు చెల్లించకుంటే భవిష్యత్ కార్యక్రమాన్ని ఉద్యమ తీవ్రతను అక్టోబర్ 15న ప్రకటిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 15 జరిగే కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల తోడ్పాటుతో పార్టీలకతీతంగా నిర్వహించబోతున్నట్లు వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం గుజ్జు యజమానులు,రాంపు నిర్వాహకులు నిబంధనల మేరకు రైతులు చెల్లించాల్సిన మొత్తం బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.సురేంద్రన్, కోశాధికారి పి.ఎల్ సంజీవరెడ్డి ఉపాధ్యక్షులు బి.మురళి,జి.త్యాగరాజ రెడ్డి కార్యదర్శి యు.సందీప్, తవనంపల్లె అధ్యక్షులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాలెం మార్కెట్ యార్డులో కరపత్రాల ఆవిష్కరణ






## ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంస్కరణలు

**పలమనేరు మేజర్ న్యూస్** ఎస్.వి. సి. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీఎస్టీ2.0 సూపర్ జీఎస్టీ అండ్ సూపర్ సేవింగ్స్ ఇన్ ఇండియా అండ్ ఆంధ్రప్రదేశ్8 అనే అంశంపై కళాశాల ప్రిన్సిపల్ ఎం. వెంకటేసులు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.హరిప్రసాద్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంస్కరణలు వివిధ రకాల పన్నులు వాటి ప్రయోజనాల గురించి తెలిపారు. అనంతరం టి. నరసింహులు ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు మాట్లాడుతూ... నిత్యవసర వస్తువులు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులు వివిధ వర్గాల ప్రజలకు ఏ విధంగా ప్రయోజనకరమో అనే విషయాలను తెలిపారు. అనంతరం జీఎస్టీ ఆఫీసర్ యోగేందర్ నాయుడు మాట్లాడుతూ గత నెల 22 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణల గురించి తెలిపారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా జీఎస్టీ నూతన సంస్కరణలు ప్రయోజనాలు అనే అంశం మీద విద్యార్థులకు వక్తృత్వ పోటీల ను నిర్వహించారు. ప్రథమ బహుమతి రాఘవేంద్ర సెకండ్ బి.ఎ, ద్వితీయ బహుమతి ప్రసన్న ఫస్ట్ బీకాం, తృతీయ బహుమతి సౌమ్య థర్డ్ బీకాంలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నందీశ్వరయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సుబ్బయ్య, డాక్టర్లు బెన్సర్, వాసు, వెంకటేష్ బాబు, రాజేష్ బాబు, ఇంతియాజ్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లీబిడ్డ ఆరోగ్యం కోసం పోషణ మాసోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్** పోషణ మాసోత్సవంలో భాగంగా విందూరు (హెచ్ డబ్ల్యు) అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు హైమావతి పాల్గొని బాలింతలు, గర్భవతులకు అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాల గురించి తెలియచేశారు. సీజన్ వారీ దొరికే ఆకు కూరలు, కాయగూరలు వినియోగించాలని సూచించారు. పోషకాహారం ప్రాధాన్యతపై తల్లులకు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి, ఆశలు, ఆరోగ్య సిబ్బంది బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.



### శ్రీ వరసిద్ధి వినాయక కాణిపాకం దేవస్థానం

## కమిటి బోర్డు సభ్యులు నరేష్‌కు సన్మానం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి డాక్టర్ నరేష్ ను శ్రీ వరసిద్ధి వినాయక కాణిపాకం దేవస్థానం కమిటి బోర్డు సభ్యులుగా ఎన్నుకోవడం పై ఆనందం వ్యక్తం చేస్తూ స్థానిక కూటమి నాయకులు, కౌన్సిలర్లు సోమశేఖర్, ఎం ఆర్ సురేష్, టిడిపి కుప్పం నియోజకవర్గ పార్టీ విస్తరణ కమిటీ సభ్యులు మంజునాథ్, రాజేంద్ర లు ఆయనను ఘనంగా సన్మానించారు. 16 మందితో కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ పాలక మండలి ఏర్పడింది. కుప్పం నియోజకవర్గానికి సంబంధించి ఇద్దరికి డైరెక్టర్లుగా అవకాశం కల్పించారు.



### నాయుడుపేటలోని రైల్వే స్టేషన్‌ను సందర్శించిన

## చెన్నై డీఆర్ఎం శైలేంద్ర సింగ్



**నాయుడుపేట,మేజర్ న్యూస్** నాయుడుపేటలోని రైల్వే స్టేషన్ ను చెన్నై డీఆర్ఎం శైలేంద్ర సింగ్ సందర్శించారు. ప్రత్యేక రైల్లో నాయుడుపేటకు చేరుకున్న డిఆర్ఎంకు రైల్వే సూపరింటెండెంట్ సిహెచ్ చిరంజీవి, పలువురు రైల్వే ఉద్యోగులు స్వాగతం పలికారు. రైల్వే డిఆర్ఎం నాయుడుపేట రైల్వే స్టేషన్ కు చేశారన్న సమాచారం అందుకున్న పలువురు సీజనల్ వ్యాపారస్తులు, విద్యార్థులు ఆయన్ను కలిసి అర్బీ అందజేసి సమస్యలను విన్నవించారు. అనంతరం డిఆర్ఎం శైలేంద్ర సింగ్ పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ నందు మూసివేసి ఉన్న 78 వ నెంబర్ రైల్వే గేటును ప్రత్యేక రైలు ద్వారానే పరిశీలించి వెళ్లారు.

### జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పనులకు

## ప్రణాళికలు సిద్ధం చేయండి..కమిషనర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఎస్.ఆర్. శంకరన్ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యల పరిష్కారంలో భాగంగా బుధవారం అధికారులతో కలిసి జర్నలిస్ట్ కాలనీలో పర్యటించారు. జర్నలిస్ట్ కాలనీలో నెలకొన్న సమస్యలను పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, పాత్రికేయులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎస్.ఆర్. శంకరన్ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించామని తెలిపారు. పెద్ద కాలువలో ఎక్కువ చెత్త నిలిచిపోవడం వలన ఇబ్బందిగా ఉందని ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డి.ఈలు రమణ, శిల్ప ,శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.



